www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -277 సోమవారం 12 జనవరి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## ఘనంగా 'శౌర్య యాత్ర'

సోమనాథ్ ఆలయంలో ప్రధాని మోదీ ప్రత్యేక పూజలు, అభిషేకం

'సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ వేడుకల్లో భాగంగా పర్యటన

శౌర్య యాత్రలో పాల్గొని డమరుకం వాయించిన ప్రధాని

ఆలయ పునర్నిర్మాణానికి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఉత్సవాలు

రాజ్‌కోట్, గాంధీనగర్‌లో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న మోదీ

2లో.





2026లో తొలి ప్రయోగానికి

## ఇస్రో సిద్ధం...

### కొనసాగుతున్న కౌంట్ డౌన్

పీఎస్ఎల్వీ-సీ62 రాకెట్‌తో 'అన్వేష' ఉపగ్రహం ప్రయోగం

శ్రీహరికోట నుంచి సోమవారం ఉదయం 10:17 గంటలకు నింగిలోకి

రక్షణ, విపత్తు నిర్వహణలో కీలకపాత్ర పోషించనున్న 'అన్వేష'

'అన్వేష'తో పాటు మరో 15 ఉపగ్రహాలను మోసుకెళ్లనున్న రాకెట్

శ్రీహరికోట **జనవరి 11 ప్రజావినికిడి**

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) 2026 సంవత్సరంలో తన తొలి ప్రయోగానికి సిద్ధమైంది. రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్డీఓ) రూపొందించిన 'అన్వేష' భూపరిశీలన ఉపగ్రహాన్ని పీఎస్ఎల్వీ-సీ62 రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి పంపనుంది. మిగతా 2లో...

## ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం చేస్తే సహించేది లేదు

భూభారతి పోర్టల్ లో అక్రమాలకు కళ్లెం

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




3లో.

## రాజకీయాలకతీతంగా అందరికీ ఇండ్లు

రామగుండంలో 800 మెగా వాట్ల ప్లాంట్ నిర్మాణానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం

సింగరేణిని కాపాడేందుకు ప్రణాళికలు : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

గోదావరిఖనిలో మంత్రులు పొంగులేటి, శ్రీధర్‌బాబు, అడ్లూరి, సురేఖతో కలిసి రూ.175.92 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన




గోదావరిఖని**జనవరి 11 ప్రజావినికిడి**

రాష్ట్రంలోని ప్రతి పేదవాడి సొంతింటి కల నిజం చేస్తామని, రాజకీయాలకతీతంగా అందరికీ ఇండ్లు మంజూరు చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. 96 లక్షల కుటుంబాలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మిగతా 2లో...



## ప్రయాణ కష్టాలు

ఊరికి వెళ్తున్నామన్న ఆనందం కాస్త ఉసూరుమనేలా ట్రిప్

తిరుగు ప్రయాణంలోనూ తప్పని తిప్పలు

అధిక చార్జీలు..అంతకు మించిన అవస్థలు

హైదరాబాద్ **జనవరి 11 ప్రజావినికిడి** : సంక్రాంతి సెలవులు వచ్చేయడంతో నగర వాసులంతా పల్లె బాట పట్టారు. పండుగకు ఇంకా మూడు రోజుల సమయం ఉన్నప్పటికీ రహదారులన్నీ ఇప్పటికే వాహనాలతో కిటకిటలాడుతున్నాయి. కిలోమీటర్ల మేర బారులు తీరుతూ చీమల మాదిరిగా కదులుతున్నాయి. సంక్రాంతి, దసరా పండుగల సమయంలో ఇలాంటి దృశ్యాలు మనకు సర్వసాధారణమే. అందులో ఆశ్చర్యమేమీ లేదు. మిగతా 2లో...

## అసలు ఫైట్ మాతోనే

తెలంగాణలో బీజేపీ ప్రత్యామ్నాయ శక్తి కాదన్న కేటీఆర్

అసలు రాజకీయ పోరు బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యేనని ఉద్ఘాటన

కాంగ్రెస్ 24 నెలల పాలన వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కేవలం గాలివాటమేనని వ్యాఖ్య

మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తమకే పట్టం కడతారని ధీమా

హైదరాబాద్ **జనవరి 11 ప్రజావినికిడి**

తెలంగాణలో బీజేపీ ఎప్పటికీ కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం కాబోదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో అసలైన రాజకీయ పోరు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్యే ఉంటుందని ఉద్ఘాటించారు. ఆదివారం నాడు ఆదిలాబాద్, మెదక్ జిల్లాల ముఖ్య నేతలతో మిగతా 2లో...




## టైగర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్

### మార్షల్ ఆర్ట్స్‌లో డిప్యూటీ సీఎం పవన్ అరుదైన ఘనత

ప్రాచీన జపనీస్ కత్తిసాము కళ 'కెంజుట్సు'లో అధికారికంగా ప్రవేశం

'ఫిఫ్త్ డాన్' పురస్కారంతో గౌరవించిన 'సోగో బుడో కన్‌రి కై' సంస్థ

'సోకే మురమత్సు సెన్సై'లోని 'టకెడా షింగెన్‌క్లాన్'లో ప్రవేశం

ఈ ఘనత సాధించిన తొలి తెలుగు వ్యక్తిగా గుర్తింపు

అరుదైన ఘనత సాధించిన ఉపముఖ్యమంత్రి

అమరావతి, **జనవరి 11 ప్రజావినికిడి**

కరాటే, మార్షల్ ఆర్ట్స్ పట్ల అమితాసక్తిని చూపించే సినీ నటుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. అరుదైన ఘనత సాధించారు. ప్రాచీన జపనీస్ కత్తిసాము కళ 'కెంజుట్సు'లో అధికారికంగా ప్రవేశం పొంది మిగతా 2లో...



## లక్ష్యాల అమలు వేగవంతం


నేడు మంత్రులు, శాఖల కార్యదర్శులతో సీఎం చంద్రబాబు కీలక సమావేశం

విజన్ 2047, ఆదాయార్జన మార్గాలపై కీలక సమీక్ష

రెవెన్యూ శాఖ సేవలు, ఆస్తుల భద్రతపై అధికారులకు దిశానిర్దేశం

వర్చువల్‌గా హాజరుకానున్న జిల్లా కలెక్టర్లు

సమావేశం అనంతరం సంక్రాంతికి నారావారిపల్లెకు సీఎం



అమరావతి, **జనవరి 11 ప్రజావినికిడి**

రాష్ట్ర పాలన, ప్రభుత్వ లక్ష్యాల అమలును వేగవంతం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా సోమవారం నాడు మంత్రులు, శాఖల కార్యదర్శులతో ఆయన సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించనున్నారు. ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ భేటీ జరగనుంది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్లు కూడా వర్చువల్ విధానంలో హాజరు కానున్నారు. సమావేశం ప్రారంభంలో, రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి (జీఎస్‌డీపీ), 2047 విజన్‌లోని 10 సూత్రాలపై అధికారులు ప్రజంటేషన్ ఇవ్వనున్నారు. అనంతరం ఆదాయార్జన మార్గాలు, మిగతా 2లో...

## నేడు సుప్రీంలో బనకచర్ల కేసు

పోలవరం-నల్లమల లింక్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో తెలంగాణ పిటిషన్


తెలంగాణతో న్యాయపోరాటానికి ఏపీ సిద్ధం

నేడు విచారణ నేపథ్యంలో న్యాయ బృందంతో మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష

వృథగా పోయే గోదావరి నీటిని వాడుకోవడమే లక్ష్యమని ఏపీ వాదన

ఇది ట్రైబ్యునల్ అవార్డుకు విరుద్ధమంటూ తెలంగాణ తీవ్ర అభ్యంతరం

అన్ని అనుమతుల తర్వాతే ప్రాజెక్టు చేపడతామని స్పష్టం చేసిన ఏపీ



**ఢిల్లీ జనవరి 11 ప్రజావినికిడి**

పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టును సవాలు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో సోమవారం (జనవరి 12న) విచారణ జరగనున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం న్యాయపోరాటానికి పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోంది.

ఈ కేసులో రాష్ట్రం తరఫున బలమైన వాదనలు వినిపించేందుకు సిద్ధం కావాలని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు న్యాయ బృందాన్ని, ఉన్నతాధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన ఈ అంశంపై సీనియర్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సుప్రీంకోర్టులో ఆంధ్రప్రదేశ్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించనున్నారు. మిగతా 2లో...

# రాజకీయాలకతీతంగా అందరికీ ఇండ్లు

(మొదటి పేజీ తరువాయి)


రామగుండం నియోజకవర్గంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దుదిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు హర్క వేణుగోపాల్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌తో కలిసి రూ.175.92 కోట్లతో అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. రామగుండం నగరంలో వివిధ డివిజన్‌లలో రూ.80 కోట్ల 52 లక్షలు, టీయూఎఫ్‌ఐడీ ద్వారా రూ.88 కోట్ల 90 లక్షలతో చేపట్టనున్న నీటి సరఫరా పైప్ లైన్ నిర్మాణ సరఫరా, ఆర్‌అండ్‌బీ శాఖ ద్వారా చేపట్టనున్న రూ.6.5 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు.
అనంతరం నగరంలో నిర్మించిన 633 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు, 494 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. పేదల ఆకాంక్షలు నెరవేర్చే విధంగా ప్రజా ప్రభుత్వం మొదటి సంవత్సరమే రూ.22 వేలా 500 కోట్లతో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని తెలిపారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు విడుదల చేస్తున్నదన్నారు. 29 లక్షల వ్యవసాయ పంప్ సెట్లకు 24 గంటల త్రీ ఫేస్ విద్యుత్తు , 52 లక్షల పైగా నిరుపేద కుటుంబాలకు 200 యూనిట్ల చొప్పున ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పాలకుర్తి ఎత్తిపోతల పథకం పనులు త్వరలో చేపడతామని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు కృషి మేరకు రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత రామగుండం ప్రాంతంలో 10 సంవత్సరాలపాటు ఎటువంటి ప్రాజెక్టులు గత పాలకుల హయాంలో తేలేదని విమర్శించారు. సింగరేణి కార్మికులకు, జెన్ కో, డిస్కంలో పనిచేసే సిబ్బందికి ప్రభుత్వం కోటి రూపాయల ప్రమాద బీమా కల్పించిందని, అదే రీతిలో రాష్ట్రంలో పనిచేసే ఐదు లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులకు కూడా కోటి రూపాయల బీమా ప్రభుత్వం ప్రారంభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్లు, జే.అరుణశ్రీ, డి.వేణు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


# నేడు సుప్రీంలో బనకచర్ల కేసు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ.. ఈ కేసుకు సంబంధించిన అన్ని రికార్డులను, కీలకమైన సమాచారాన్ని వెంటనే న్యాయవాదుల బృందానికి అందించాలని అధికారులను ఆదేశించారు. జలవనరుల శాఖ ప్రత్యేక కార్యదర్శి సాయి ప్రసాద్, సలహాదారు వెంకటేశ్వరరావు, ఇంజినీర్-ఇన్-చీఫ్ నరసింహమూర్తి, అంతర్రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు, న్యాయవాదులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.
ఏటా గోదావరి నది నుంచి సుమారు 3000 టీఎంసీల నీరు సముద్రంలోకి వృథగా పోతోందని, అందులో నుంచి కేవలం 200 టీఎంసీల నీటిని మాత్రమే ఈ ప్రాజెక్టు ద్వారా రాయలసీమకు తరలించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి వివరించారు. దిగువ రాష్ట్రంగా మిగులు జలాలను వాడుకునే హక్కు గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ (+ఔఋ) అవార్డు ప్రకారమే ఆంధ్రప్రదేశ్‌కు ఉందని ఆయన స్పష్టం చేశారు.
"మేం స్నేహ హస్తం అందిస్తుంటే, తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేసేలా కోర్టుకు వెళ్లడం విచారకరం" అని మంత్రి నిమ్మల వ్యాఖ్యానించారు. సముద్రంలో కలిసిపోతున్న నీటిని కరవు పీడిత ప్రాంతమైన రాయలసీమను సస్యశ్యామలం చేయడానికి వాడుకోవడంలో తప్పేంటని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఇతర రాష్ట్రాల హక్కులకు ఎలాంటి భంగం వాటిల్లదని, కేవలం మిగులు వరద జలాలను మాత్రమే వినియోగించుకుంటామని ఆయన పునరుద్ఘాటించారు. ఇప్పటికే ప్రాజెక్టు సాధ్యాసాధ్యాల నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించామని, వారి సూచనల మేరకు మార్పులు చేస్తున్నామని తెలిపారు.
ప్రస్తుతం డీపీఆర్ (వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక) కోసం పిలిచిన టెండర్లు కేవలం ప్రాథమిక సన్నాహక చర్యలు మాత్రమేనని, అన్ని చట్టపరమైన అనుమతులు పొందిన తర్వాతే ప్రాజెక్టు పనులను ప్రారంభిస్తామని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు. మరోవైపు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గతవారం తేల్చిచెప్పారు. ఏపీ ప్రతిపాదనలు గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్-1980 అవార్డుకు, అంతర్రాష్ట్ర జల నిబంధనలకు స్పష్టమైన ఉల్లంఘన అని ఆయన ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఇరు రాష్ట్రాల వాదనల మధ్య సుప్రీంకోర్టు విచారణ కీలకంగా మారింది.

# టైగర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్.



(మొదటి పేజీ తరువాయి)

అంతర్జాతీయ గౌరవాన్ని సాధించారు. జపాన్ సంప్రదాయ యుద్ధ కళల్లో అత్యంత గౌరవనీయమైన సంస్థల్లో ఒకటైన 'సోగో బుడో కన్‌రి కై' సంస్థ ఆయనకు ఫిఫ్త్ డాన్ (ఐదో డాన్) పురస్కారాన్ని అందించింది. గోల్డెన్ డ్రాగన్ సంస్థ ఆయనకు 'టైగర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్' అనే విశిష్ట బిరుదును కూడా అందించింది. అలాగే జపాన్ వెలుపల 'సోకే మురుమత్సు సెన్సై'లోని 'టకెడా షింగెన్ క్లాన్'లో ప్రవేశం పొందిన తొలి తెలుగు వ్యక్తిగానూ పవన్ నిలిచారు. మార్షల్ ఆర్ట్స్ పట్ల 3దశాబ్దాలకు పైగా సాగించిన సాధన, పరిశోధన, అంకితభావానికి నిదర్శనంగా ఆయనకు ఈ ప్రతిష్ఠాత్మక గౌరవాలు దక్కాయని జనసేన ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొంది. ప్రముఖ బుడో నిపుణుడు హాన్షి ప్రొఫెసర్ డాక్టర్ సిద్ధిక్ మహ్మూదీ మార్గదర్శకంలో పవన్ 'కెండో'లో సమగ్ర శిక్షణ పొంది, ఉన్నతస్థాయి నైపుణ్యం ప్రదర్శించారు. సినిమా, శాస్త్రీయ యుద్ధకళలు, యుద్ధ తత్వశాస్త్రాలను అంతర్జాతీయ వేదికపై సమన్వయం చేయగలిగిన అతి కొద్దిమంది భారతీయ ప్రముఖుల్లో ఒకరిగా ప్రత్యేకస్థానం సంపాదించారు.

**పవన్‌కు లోకేశ్ అభినందనలు**

: పురాతన జపనీస్ కత్తిసాము కళ కెంజుట్సులో అధికారికంగా ప్రవేశం పొందిన పవన్‌కు మంత్రి లోకేశ్ అభినందనలు తెలిపారు. 'పవనన్న జిజ్ఞాస అద్భుతం. ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండే మనస్తత్వం, ఇంకా కొత్త అంశాలు నేర్చుకోవాలనే పవనన్న తపన నేటి తరానికి స్ఫూర్తిదాయకం' అని ఎక్స్‌లో పోస్టు చేశారు.

**బహుముఖ ప్రజ్ఞాశాలి పవన్**

పవన్ కల్యాణ్ బహుముఖ ప్రజ్ఞాశాలి. నటుడిగానే కాకుండా రచయితగా, దర్శకుడిగా, స్టంట్ కో-ఆర్డినేటర్‌గా, కొరియోగ్రాఫర్‌గా, గాయకుడిగా ఇలా పలు విభాగాల్లో తన ప్రతిభ చాటుకున్నారు. సినిమాలు, రాజకీయాల్లోకి ప్రవేశించకముందే ఆయన మార్షల్ ఆర్ట్స్ ప్రయాణం మొదలైంది. కరాటే, సంబంధిత యుద్ధ కళల పట్ల ఆసక్తి కలిగిన పవన్.. చెన్నైలో ఉన్నప్పుడే కఠినమైన శిక్షణతోపాటు నిరంతర సాధన చేసి బలమైన పునాది వేసుకున్నారు. ఆ తర్వాత శారీరక సాధనకే పరిమితం కాకుండా జపనీస్ సమురాయ్ మార్షల్ సంప్రదాయాలపై లోతైన అధ్యయనం చేసి, పరిశోధించి వాటిని అత్యంత నిబద్ధతతో అనుసరించారు. అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి మొదలు.. తమ్ముడు, ఖుషి, అన్నవరం, ఓజీ వంటి చిత్రాల్లోనూ మార్షల్ ఆర్ట్స్‌ను తెరపై ప్రదర్శిస్తూ, వాటికి విస్తృత గుర్తింపు, ప్రజాదరణ తీసుకొచ్చారు.

# పాపం వృద్ధ దంపతులు... డిజిటల్ అరెస్ట్ కు భయపడి
# రూ.14.85 కోట్లు పోగొట్టుకున్నారు!

**ఢిల్లీలో ఎన్‌ఆర్‌ఐ డాక్టర్ దంపతులకు భారీ మోసం**

**'డిజిటల్ అరెస్ట్' పేరుతో రూ.14.85 కోట్లు కాజేసిన సైబర్ నేరగాళ్లు**

**17 రోజుల పాటు వీడియో కాల్స్‌లో నిఘా పెట్టి మోసం**

**మనీ లాండరింగ్ కేసుల పేరుతో బెదిరించి డబ్బులు బదిలీ చేయించుకున్న వైనం**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఢిల్లీ సైబర్ క్రైమ్ పోలీసులు**



**ఢిల్లీ జనవరి 11 ప్రజావినికిడి**

దేశ రాజధాని ఢిల్లీలో అత్యంత భారీ సైబర్ మోసం వెలుగులోకి వచ్చింది. పోలీసు, టెలికాం అధికారులుగా నమ్మించి, 'డిజిటల్ అరెస్ట్' పేరుతో ఓ ఎన్‌ఆర్‌ఐ వృద్ధ డాక్టర్ దంపతుల నుంచి సైబర్ నేరగాళ్లు ఏకంగా రూ.14.85 కోట్లు కాజేశారు. దాదాపు 17 రోజుల పాటు వారిని భయభ్రాంతులకు గురిచేయడం ద్వారా, వారి ఇంట్లోనే వారిని బందీలుగా చేసి ఈ దారుణానికి పాల్పడ్డారు. వివరాల్లోకి వెళితే, ఢిల్లీలోని గ్రేటర్ కైలాష్ ప్రాంతంలో డాక్టర్ ఓం తనేజా, డాక్టర్ ఇందిరా తనేజా దంపతులు నివసిస్తున్నారు. ఐక్యరాజ్యసమితి (ఖచీ)లో సుమారు 48 ఏళ్ల పాటు పనిచేసి, 2015లో పదవీ విరమణ చేసి భారత్‌లో స్థిరపడ్డారు. గత డిసెంబర్ 24న వీరికి గుర్తుతెలియని వ్యక్తుల నుంచి ఫోన్ కాల్ వచ్చింది. తాము టెలికాం, పోలీసు అధికారులమని పరిచయం చేసుకున్న నేరగాళ్లు, వారిపై మనీ లాండరింగ్ కేసులు ఉన్నాయని, అరెస్టు వారెంట్లు కూడా జారీ అయ్యాయని బెదిరించారు.
దీంతో తీవ్ర ఆందోళనకు గురైన ఆ వృద్ధ దంపతులను, సైబర్ కేటుగాళ్లు 'డిజిటల్ అరెస్ట' అంటూ భయపెట్టారు. డిసెంబర్ 24 నుంచి జనవరి 10 వరకు, అంటే దాదాపు 17 రోజుల పాటు వీడియో కాల్ ద్వారా వారిని నిరంతరం నిఘాలో ఉంచారు. ఆర్‌బీఐ, సుప్రీం కోర్టు అధికారులుగా నటిస్తూ నకిలీ పత్రాలు చూపించి మరింత భయపెట్టారు. డబ్బు బదిలీ చేస్తే కేసులు పరిష్కరిస్తామని నమ్మబలికారు.
ఈ క్రమంలో డాక్టర్ ఇందిరా తనేజాను బ్యాంకులకు పంపి, విడతల వారీగా ఎనిమిది వేర్వేరు ఖాతాలకు డబ్బు బదిలీ చేయించారు. ఇలా మొత్తం రూ.14.85 కోట్లు బదిలీ చేయించుకున్నారు. చివరకు జనవరి 10న, "మీ డబ్బులు ఆర్‌బీఐ ఆదేశాలతో తిరిగి వస్తాయి, సమీప పోలీస్ స్టేషన్‌కు వెళ్లండి" అని చెప్పి కాల్ కట్ చేశారు. తీరా పోలీస్ స్టేషన్‌కు వెళ్లాక తాము మోసపోయామని దంపతులు గ్రహించారు.
బాధితుల ఫిర్యాదు మేరకు ఢిల్లీ పోలీసులు ఈ-ఎఫ్ఐఆర్ నమోదు చేసి, కేసు తీవ్రత దృష్ట్యా స్పెషల్ సైబర్ యూనిట్ (×ఖీూ)కు బదిలీ చేశారు. ఇలాంటి 'డిజిటల్ అరెస్ట' మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కాల్స్ వస్తే వెంటనే పోలీసులను సంప్రదించాలని అధికారులు సూచిస్తున్నారు.

# 2026లో తొలి ప్రయోగానికి ఇస్రో సిద్ధం...

(మొదటి పేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి జనవరి 12వ తేదీ ఉదయం 10:17 గంటలకు ఈ ప్రయోగం జరగనుంది. ఇందుకు సంబంధించిన 22.5 గంటల కౌంట్‌డౌన్ ఆదివారం మధ్యాహ్నం 12:17 గంటలకు మొదలైంది.
'అన్వేష' ఉపగ్రహం దేశ రక్షణ, వాతావరణ అధ్యయన రంగాల్లో అత్యంత కీలకం కానుంది. హైపర్‌స్పెక్ట్రల్ ఇమేజింగ్ టెక్నాలజీతో పనిచేసే ఈ ఉపగ్రహం భూమి ఉపరితలాన్ని అత్యంత సూక్ష్మంగా పరిశీలించగలదు. దీని ద్వారా సరిహద్దుల వద్ద పర్యవేక్షణ, వ్యూహాత్మక నిఘా కార్యకలాపాలకు కీలక సమాచారం అందుతుంది. అంతేకాకుండా, వాతావరణ మార్పులను అధ్యయనం చేయడం, తుఫానులు, వరదలు వంటి ప్రకృతి విపత్తులను ముందుగానే పసిగట్టి హెచ్చరికలు జారీ చేయడంలో ఇది సహాయపడనుంది. ఈ మిషన్‌లో 'అన్వేష' ప్రధాన ఉపగ్రహం కాగా, దీనితో పాటు మరో 15 చిన్న ఉపగ్రహాలను కూడా ఒకేసారి నింగిలోకి పంపుతున్నారు. వీటిలో 7 దేశీయ, 8 విదేశీ ఉపగ్రహాలు ఉన్నాయి. హైదరాబాద్‌కు చెందిన స్టార్టప్ 'టేక్‌మీ2స్పేస్ట రూపొందించిన ఉపగ్రహం కూడా వీటిలో ఉండటం విశేషం. పీఎస్ఎల్వీ రాకెట్‌కు ఇది 64వ మిషన్. షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ఈ ప్రయోగం జరగనుండగా, ఇస్రో శాస్త్రవేత్తలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భారత అంతరిక్ష ప్రయోగాల్లో మరో మైలురాయిగా నిలవనున్న ఈ ప్రయోగంపై దేశవ్యాప్తంగా సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# లక్ష్యాల అమలు వేగవంతం

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రాయోజిత పథకాల పురోగతి, ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) ప్రాజెక్టులు, పెట్టుబడుల ఆకర్షణ, ఫైళ్ల పరిష్కారం, ఆన్‌లైన్ సేవలు, వాట్సాప్ గవర్నెన్స్ వంటి కీలక అంశాలపై సీఎం సమీక్ష జరుపుతారు. ముఖ్యంగా రెవెన్యూ శాఖ పనితీరుపై ఈ సమావేశంలో ప్రత్యేకంగా చర్చించనున్నారు. పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ, భూముల సర్వే, రిజిస్ట్రేషన్ సేవలు, ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలపై మంత్రులు, అధికారులకు సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. బ్లాక్‌చైన్ టెక్నాలజీతో ప్రజల ఆస్తులకు పటిష్ఠ భద్రత కల్పించే విధానంపైనా చర్చిస్తారు. వీటితో పాటు కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన 'వీబీ జీ రామ్ జీ' పథకంపై కూడా సమీక్షించనున్నారు. సమావేశం ముగిసిన అనంతరం, సాయంత్రం సీఎం చంద్రబాబు సంక్రాంతి పండుగ కోసం తన స్వగ్రామం నారావారిపల్లెకు బయలుదేరి వెళతారు.

# అసలు ఫైట్ మాతోనే

(మొదటి పేజీ తరువాయి)

పురపాలక ఎన్నికల సన్నాహక సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.
పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ సాధించిన గెలుపు కేవలం గాలివాటం మాత్రమేనని కొట్టిపారేశారు. ఆ సమయంలో దేశవ్యాప్తంగా ఉన్న ప్రత్యేక పరిస్థితుల వల్లే అది సాధ్యమైందని, క్షేత్రస్థాయిలో బీజేపీకి ఎలాంటి బలం లేదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ సీనియర్ నేతలు ఘోరంగా ఓడిపోయిన విషయాన్ని గుర్తుచేశారు. గడిచిన 24 నెలల కాంగ్రెస్ పాలన పూర్తిగా వైఫల్యాలతో నిండిపోయిందని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి, అన్ని వర్గాలను మోసం చేసిందని ఆరోపించారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార దుర్వినియోగానికి పాల్పడిందని దుయ్యబట్టారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ వైఫల్యాలను, హామీల వంచనను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. కృష్ణా నది జలాల వాటా, ఇతర అంతర్రాష్ట్ర సమస్యల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఈ విషయంలో బీజేపీ కూడా మౌనంగా ఉంటూ రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రజలు కాంగ్రెస్ 24 నెలల అసమర్థ పాలనను, బీఆర్ఎస్ పదేళ్ల అభివృద్ధిని బేరీజు వేసుకుంటున్నారని తెలిపారు. ఇటీవలి ఉప ఎన్నికలు, పంచాయతీ పోల్స్‌లో ప్రజలు బీఆర్ఎస్ వైపే మొగ్గు చూపుతున్నారని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లోనూ ఇదే పునరావృతం అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సీనియర్ నేత, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు కూడా పాల్గొన్నారు.

# ఘనంగా 'శౌర్య యాత్ర'

## సోమనాథ్ ఆలయంలో ప్రధాని మోదీ ప్రత్యేక పూజలు, అభిషేకం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుజరాత్‌లోని ప్రఖ్యాత సోమనాథ్ ఆలయాన్ని సందర్శించారు. 'సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్' వేడుకల్లో భాగంగా ఆయన ఆలయానికి విచ్చేసి, సోమనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ప్రధాని స్వయంగా అభిషేకం, హారతి ఇచ్చి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు, పరిపాలన అధికారులతో ముచ్చటించారు. అంతకుముందు ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన 'శౌర్య యాత్ర'లో ప్రధాని పాల్గొన్నారు. సోమనాథ్ ఆలయ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన ఎందరో వీరుల గౌరవార్థం ఈ యాత్రను నిర్వహిస్తారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆయన వీక్షించారు. యాత్ర సాగుతున్న దారి పొడవునా ప్రజలు బారులు తీరి 'మోదీ-మోదీ' నినాదాలతో, పూలు చల్లుతూ ఆయనకు ఘన స్వాగతం పలికారు. శివుడికి ప్రతీకగా భావించే డమరుకం శబ్దాలు మిన్నంటగా, ప్రధాని మోదీ కూడా ఉత్సాహంగా డమరుకాన్ని చేతుల్లోకి తీసుకుని వాయించారు.

# ప్రయాణ కష్టాలు

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యంగా భాగ్యనగరమైతే దాదాపుగా ఖాళీ అయిపోతుంది. రోడ్లన్నీ నిర్మానుష్యమవుతాయి. ప్రయాణమంటేనే రోజువారీ బిజీ జీవితం నుంచి కాసింత ఊరట పొందడానికి, బంధుమిత్రులతో ఉల్లాసంగా గడపడానికి జరిపేది. ఓ వారం రోజుల పాటు యాంత్రిక జీవనాన్ని మరచిపోయి హాయిగా, ఆనందంగా సొంతూళ్లలో గడిపి నూతనోత్సాహంతో తిరిగి నగరానికి చేరుకుంటారు. అయితే ఇప్పుడు ఈ ప్రయాణాలు నరకాన్ని తలపిస్తున్నాయి. సొంత వాహనాలు ఉన్న వారి పరిస్థితి అటుంచితే బస్సులు, రైళ్లు, ఇతర వాహనాలలో వెళ్లే వారి పరిస్థితి దారుణంగా ఉంటోంది.
రెండు మూడు నెలల ముందు టిక్కెట్ రిజర్వేషన్ చేయించుకుంటే కానీ సీటు దొరకదు. అది లేకుంటే అంతే సంగతులు. స్పెషల్ బస్సుల పేరిట దోపిడీ మొదలవుతుంది. ప్రయివేటు ట్రావెల్స్ వారైతే ఛార్జీకి మూడు నాలుగు రెట్లు అదనంగా వసూలు చేసి జేబులు ఇక్కడే ఖాళీ చేస్తారు. రైలులో అయితే కనీసం నిలబడడానికి కూడా చోటుండదు. ఊరికి వెళుతున్నామన్న ఆనందం ఆవిరైపోతుంది. తిరుగు ప్రయాణంలోనూ ఇదే పరిస్థితి. కిక్కిరిసిన రైళ్లు,బస్సులౌనత్తనడక నడుస్తున్న వాహనాలౌఅధిక ఛార్జీలౌ ఇవన్నీ ప్రజల సహనానికి పరీక్ష పెడుతున్నాయి. జాతీయ రహదారులపై పరిస్థితి మరీ దారుణంగా ఉంటోంది. తరచూ ట్రాఫిక్ జామ్‌లు తప్పడం లేదు. ముఖ్యంగా హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై కొన్ని చోట్ల మరమ్మతు పనులు జరుగుతుండడంతో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడం సిబ్బందికి తలకు మించిన భారమవుతోంది. సొంత వాహనాలలో ప్రయాణిస్తున్న వారు నరకాన్నే అనుభవిస్తారు. బయటికి దిగలేక, లోపల కూర్చోలేక నానా అవస్థలు పడుతుంటారు. శారీరక అలసట అనివార్యమవుతుంది. చికాకులు తప్పవు. ప్రయాణాన్ని పూర్తి చేసుకొని గమ్యస్థానం చేరిన వారికి నిరుత్సాహం, అలసట తప్పవన్నది సైకాలజిస్టుల అభిప్రాయం. బంధుమిత్రులు, స్నేహితులతో కాలం గడుపుదామని గంపెడాశతో వస్తే దారిలో ఎదురైన చేదు అనుభవం వారి ఉత్సాహంపై నీళ్లు చల్లుతుంది. రిలాక్స్ అవడం మాట అటుంచి అశాంతికి లోనవుతారు. సెలవులన్నీ ఇట్టే గడిచిపోయి తిరిగి కాంక్రీట్ జంగిల్‌కి చేరుకున్న వారిలో ఏ మాత్రం సంతోషం కన్పించదు.



## ఘనంగా ఒడ్డె ఓబన్న జయంతి ఉత్సవాలు



**ప్రజావినికిడి ,(ఎల్బీనగర్):జనవరి 11,**స్వాతంత్ర్య సమర యోధుడు ఒడ్డె ఓబన్న 219 జయంతి ఉత్సవాలు హయత్ నగర్ మండల కేంద్రంలోని మహనీయుల విగ్రహాల వద్ద బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎత్తిరి భీమ్ రాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడ్డే ఓబన్న సుబ్బమ్మ సుబ్బయ్య దంపతులకు రాయలసీమ నంద్యాల జిల్లాలో జన్మించారని అన్నారు.ఓబన్న రాయలసీమ గడ్డమీద స్వాతంత్ర సమరభేరి మోగించి బ్రిటిష్ పాలకుల పాలనపై సమర శంఖారావం పూరించి బ్రిటిష్ పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించి గడగడలాడించిన సమరయోధుడు ఓబన్న సైరా నరసింహారెడ్డి సమస్థానంలో మండల దిశగా విధులు నిర్వహించారని అన్నారు.వడ్డే ఓబన్న అంటే ధైర్యం త్యాగం సామాజిక న్యాయం అని కొనియాడారు.వడ్డే ఓబన్న సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఆయన యొక్క జయంతి వర్ధంతిలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం గర్వించదగ్గ విషయం అని ఆయన యొక్క జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలని రాబోయే తరాలకు వడ్డే ఓబన్న జీవిత చరిత్ర తెలియజేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా పలువురు ఆయన యొక్క విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో హయత్ నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్,ఎస్ ఐ వెంకటరెడ్డి,లక్ష్మీనారాయణ,పారందస్వామి,రాష్ట్ర ఉపాధ్యక్షులు తెలంగాణ అంబేద్కర్ సంఘం,ఎర్ర రవీందర్ సీనియర్ నాయకులు ఎమ్మార్పీఎస్ పవన్ కుమార్,హయత్ నగర్ మండల నాయకులు వడ్డెర సంఘం మోసస్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వడ్డెర సంఘం ఎత్తిరి అరవింద్ సీనియర్ నాయకులు వడ్డెర సంఘం తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ జిల్లాకు పీవీ నరసింహారావు పేరు పెట్టాలి

**తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు**



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):జనవరి 11,**అపరచానిక్యుడు ఆర్థిక సంస్కరణల కు ఆధ్యుడు బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన పీవీ నరసింహారావు మాజీ ప్రధానమంత్రి పేరును ఉమ్మడి వరంగల్ జిల్లాలోని హుజురాబాద్ కు పెట్టాలని తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు,పివి జిల్లా సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు డిమాండ్ చేశారు.ఆదివారం నాడు ఆయన పత్రికా సమావేశంలో ఒక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి మాజీ ప్రధానమంత్రి, విశేష ప్రజ్ఞ కలిగిన ఆర్థిక సంస్కరణలకు ఆధ్యుడు తెలంగాణ ప్రజల ముద్దుబిడ్డ పాములపర్తి వెంకట నరసింహారావు (పీవీ నరసింహారావు ) పేరును ఉమ్మడి వరంగల్ జిల్లా హుజూరాబాద్ కు ఆయన పేరు పెట్టాలని సూచించారు.ఈ విషయాన్ని పరిశీలించి రేవంత్ రెడ్డి మంత్రివర్గం తక్షణమే ఒక నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.ముఖ్యమంత్రి మంత్రివర్గంలోని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రి శ్రీధర్ బాబు,అరకర వేణుగోపాల్,ఏఐసిసి జనరల్ సెక్రటరీ కోటా నీలిమ తదితరులు ఈ విషయమై ప్రత్యేక దృష్టి సారించాలని అదేవిధంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా,తెలంగాణలోని ప్రాముఖ్యం అయిన ఉమ్మడివరంగల్ జిల్లా లోని హుజురాబాద్ కు పీవీ నరసింహారావు జిల్లా గా పేరు పెట్టాలని దీనితో వంగర గ్రామానికి ఒక ప్రత్యేకత ఏర్పడుతుందని ఆ ప్రత్యేకతతో పీవీ నరసింహారావు దేశానికి చేసిన సేవలు శాశ్వతంగా గుర్తుంటాయని ఆయన ఆకాంక్షించారు. గతంలో అనేకమంది ముఖ్యమంత్రులకు పీవీ నరసింహారావు పేరులు ఏదో ఒక జిల్లాకు పెట్టాలని అనేక వినతి పత్రాలు అందజేయడం జరిగిందని యువకుడు ఉత్సాహవంతులు అయినా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తలచుకుంటే ఇది పెద్ద సమస్య కాదని తక్షణమే ఈ సమస్యకు పరిష్కారం ఏర్పాటు చేసి మా అందరి హృదయాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి శాశ్వతంగా నిలిచి ఉండాలని ఆకాంక్షించారు.

## పేద ప్రజలకు శ్రీమంతం చేసిన రూపాయి ఫౌండేషన్



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):జనవరి 11,**555 మంది పేద గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు నిర్వహించిన రూపాయి ఫౌండేషన్ సంస్థ పుణ్య కార్యమును నిర్వహించి ప్రజల మన్ననలు పొందారు.
పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి బహుళ ప్రజాదరణ పొందుతున్న పలు సంఘ సేవ కార్యక్రమాలు విజయవంతముగా నిర్వహిస్తూ ప్రజాధారణపొందుతన్న రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ ఈ పవిత్ర కార్యమునకు తమ వంతుగా కార్యక్రమమునకు విచ్చేసిన అతిధులకు, గర్భిణీ స్త్రీలకు సుమారు1000 మందికి పైగా భోజనాలు ఏర్పాటు చేశారు.ఈ సంస్థ పలు సేవ కార్యక్రమాలు చేస్తున్నదుకు పలువురు ప్రశంసించారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూరిల్లు దగ్ధం

**పరామర్శించిన స్థానిక సర్పంచ్ మడకం సుభద్ర**



**ప్రజావినికిడి,(వాజేడు):జనవరి 11,** మురుమూరు గ్రామపంచాయతీ పరిధిలోని ఘనపురం గ్రామానికి చెందిన కుర్సం రాజారాం, నాగమణి దంపతులు నివసిస్తున్నటువంటి పూరిగుడిసె శనివారం సాయంత్రం మూడు గంటల సమయంలో ఎవరూ లేని సమయం లో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా కాలిపోయింది.ఈ యొక్క సంఘటన ఎవరు లేని సమయంలో జరిగటంతో ప్రాణ నష్టం జరగలేదు విలువైన పత్రాలు, ఆధార్ కార్డులు,రేషన్ కార్డు భూమికి సంబంధించినటువంటి పాసు పుస్తకాలు, బట్టలు,నిత్యవసర వస్తువులు పూర్తిగా కాలిపోయాయని దంపతులిద్దరూ విలపించారు.విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ మడకం సుభద్ర కాంగ్రెస్ నాయకులు మల్లె దుర్గారావు దంపతులిద్దరని ఓదార్చి జరిగిన ఘటనని ప్రభుత్వానికి వివరించి జరిగిన నష్టానికి నష్టపరిహారం అందించే విధంగా పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిచ్చడి రాఘవులు,చిక్కుడు వెంకటేశ్వర్లు,చిక్కుడు ముత్తయ్య,తాటి శరత్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుకున్న మహర్లు చట్టసభల్లో వెళ్ళాలి

**అంబేద్కర్ ను మాత్రమే స్ఫూర్తిగా స్వీకరించండి**

**బుద్ధుని ఆలోచనలను అనుసరించండి**

**సామాజిక విలువలతో బ్రతకండి**

**మహర్ ప్రజా ప్రతినిధుల సభలో సూరన్న**





**ప్రజావినికిడి,(కాగజ్ నగర్):**
కాగజ్ నగర్ పట్టణంలో నిర్వహించిన మహార్ ప్రజాప్రతినిధుల సభలో సూరన్న మాట్లాడుతూ కలిసికట్టుగా ఉంటే రాజకీయ పదవులు అనుభవించవచ్చు. ప్రస్తుతం రాజకీయం అంటే దోపిడి దౌర్జన్యాలు అనే రీతిగా మనం చూస్తున్నాం ఇలాంటి తరుణంలో గెలిచిన మనం అభివృద్ధివైపు అడుగులువేసి రానున్న రోజుల్లో మన సామాజిక వర్గాన్ని ముందుకు తీసుకొని వెళ్తూ సమాజాన్ని మార్చే సాధనంగా ఉపయోగపడాలన్నారు.బోధించు, సమీకరించు,పోరాడు అని దశాబ్దాలుగా వింటున్నమాటే కానీ కేవలం బోధించడం దాని తర్వాత సమీకరించడం ఆ తర్వాత పోరాడడం మాత్రమే కాకుండా సాధించాలి అనే రీతిగా ప్రయత్నాలు చెయ్యాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.
మన సిద్ధాంతం మన ఆలోచనలు మన ప్రవర్తన మన విలువలు ఈ సమాజంలో ప్రతిబింబించాలి అప్పుడే మన కులాన్ని ఇతర కులాలు గౌరవించే అవకాశం ఉంటుందని అంబేద్కర్ స్ఫూర్తి, అంబేద్కర్ లక్ష్యాన్ని మనం అనుసరించి భావి తరాలకు ఆదర్శంగా ఉండేలా జీవన విధానం ఉండాలన్నారు.
రాజ్యాంగం కల్పించిన హక్కుల్ని వాడుకోవాలి,
ప్రాథమిక హక్కుల్ని వాడుకొని మన స్వేచ్ఛను మనం వినియోగించాలి.
మహర్లు ఎవరికి బానిసగా పనిచేయకుండా ఎవరికాళ్ళమీద వారు నిలబడాలి.
పే బ్యాక్ టు సొసైటీ లో భాగంగా ఒకరిని ఒకరు ప్రోత్సహించి ముందుకు వెళ్ళాలి. ఎందుకు గెలిచాం.? గెలిచి ఏం చేస్తున్నాం.? దేనికోసం మనం ఉన్నాం.? మన సామాజిక వర్గాన్ని మనం ముందుకు తీసుకొని వెళ్తున్నమా లేదా.? అనే ప్రశ్నలు రోజుకు మూడు సార్లు వేసుకుంటే మనం ఏం చెయ్యాలో మనకు తెలుస్తుంది అని చెప్పుకొచ్చారు.గెలిచిన వార్డు మెంబర్లు,గెలిచిన సర్పంచులను మీరే రాజులు మీరే ధీరులు మీరే శూరులు మీరే వ్యవస్థ మార్పు కొరకు పనిచేయాలి మీ ఆలోచనలే పునాదులవ్వలి అని చెప్పుకొచ్చారు.
ఈ కార్యక్రమంలో బహుముఖ మేధావులు రాజకీయ నాయకులు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఫుట్ పాత్ కబ్జాలపై టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం..

**ఫుట్ పాత్ లపై హోటల్లు,పాండ్ డబ్బాల నిర్వహణ..**

**టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్,చైన్ మెన్ ల కనుసైగల్లో ఫుట్ పాత్ కబ్జాలా.?**

**రహదారులను ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోరా.?**

**ఫుట్ పాత్ కబ్జాలను తొలగించకుండా కాలక్షేపం ఎందుకు.?**

**మామూళ్ల కోసమే ఫుట్ పాత్ వ్యాపారాలను ప్రోత్సహిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు..**



**ప్రజావినికిడి,(సికింద్రాబాద్):**
గ్రేటర్ హైదరాబాద్ లో రహదారులు, ఫుట్ పాత్ లు ఆక్రమించి వ్యాపారం నిర్వహిస్తున్న వ్యాపారస్తులపై టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోకుండా ట్రాఫిక్ పోలీసులు వాటిని చూసి చూడనట్టు వదిలివేయడంతో రహదారుల వెంబడి నడుచుకుంటూ వెళ్లే పాదచారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని వాటిపై చర్యలు తీసుకోకుండా అధికారులు మౌనంగా ఉన్నారంటే దానికి అర్థం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు
బేగంపేట సర్కిల్ పరిధిలో పద్మారావు నగర్ పార్క్ ముందు ఉన్న భవనం ముందు రహదారులపై అక్రమంగా అనుమతులు లేకుండా వ్యాపార నిర్వహిస్తున్నారని హోటల్లో పాన్ డబ్బాలు చిరు వ్యాపారస్తులు రహదారుల ఆక్రమించి వ్యాపారాలు సాగిస్తున్నారని వాటిపై టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఫిర్యాదులు చేసిన చర్యలు తీసుకోకుండా అధికారులు ఉంటున్నారంటే అధికారులకు వాటా ఉందా.? అని ప్రజలు గుసగుసలు పెడుతున్నారు.
ప్రజా పాలనలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా అనేక సంక్షేమ పథకాలను అనేక కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెడుతున్న మున్సిపల్ శాఖ ఉన్నత అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం ఆచరణలో అమలు చేయకుండా తమకు కావలసినది ఇస్తే ఏవీ కనపడనట్టు కల్లబొల్లి మాటలు చెప్తారని రహదారులు ప్రక్కన అక్రమంగా వెలిసిన దుకాణాలను తొలగించకపోవడంతో ప్రయాణికులకు, బాటసారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని రోడ్లపై ఇష్టం వచ్చినట్టు వాహనాలను నిలుపుతున్నారని రోడ్లపై సిగరెట్లు తాగుతూ విచ్చలవిడిగా గుట్కాలు తింటూ రోడ్లపైనే ఉమ్మి వేస్తున్నారని శుభ్రత ఎక్కడ పాటించడం లేదని ఇలాంటి అక్రమ వ్యాపారాల పై టౌన్ ప్లానింగ్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.
అనుమతులు లేకుండా కమర్షియల్ నిర్మాణాలు చేపట్టి రోడ్లను ఆక్రమించు హోటల్లు పాన్ డబ్బాలకు టిఫిన్ సెంటర్లకు అద్దెకిచ్చుకుంటూ తమ వ్యాపారాలు కొనసాగిస్తున్నారని కమర్షియల్ నిర్మాణాలు చేపట్టి పార్కింగ్ స్థలం లేకుండా నిర్మాణాలు చేపట్టేటప్పుడు టౌన్ ప్లానింగ్ అధికారులు వాటిపై చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఇప్పటికైనా అధికారులు ఫుట్ పాత్ పై,రోడ్ల వెంబడి రహదారుల వెంబడి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న అక్రమ వ్యాపారాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం చెస్తే సహించేది లేదు

**అణాపైసాతో సహా వసూలు చేస్తాం**

**ధరణి లోని లొసుగులతో అక్రమాలకు పాల్పడిన వారిని వదిలిపెట్టేది లేదు**

**రాష్ట్రవ్యాప్తంగా ఆడిటింగ్ నిర్వహిస్తాం**

**భూభారతి పోర్టల్ లో అక్రమాలకు కళ్లెం**

**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగానికి పాల్పడిన వారిపై అత్యంత కఠినంగా వ్యవహరించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.
ఆదివారం నాడు మినిస్టర్ క్వార్టర్స్‌లోని తన నివాసంలో రెవెన్యూ అధికారులతో సమావేశమైన మంత్రి పొంగులేటి రాష్ట్రంలోని జనగాం తదితర ప్రాంతాల్లో బయటపడిన స్టాంప్ డ్యూటీ సొమ్ము చెల్లింపుల్లో అక్రమాలపై అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ,గత ఐదు సంవత్సరాల లావాదేవీలపై ఆడిట్ నిర్వహించగా మొత్తం 52 లక్షల లావాదేవీలలో 4,800 లోపాలు గుర్తించామని తెలిపారు. వీటిలో దాదాపు 3000 లోపాలు రంగారెడ్డి ,యాదాద్రి జిల్లాల్లో ఉన్నాయన్నారు. వీటికి సంబంధించిన మొత్తాన్ని తప్పకుండా రికవరీ చేస్తామని తెలిపారు. రెవెన్యూ యంత్రాంగం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఇటీవల నిర్వహించిన ఆడిటింగ్ లో భూముల రిజిస్ట్రేషన్ కోసం ప్రజలు చెల్లించిన స్టాంప్ డ్యూటీ,రిజిస్ట్రేషన్ చలాన్ సొమ్మును పక్కదారి పట్టిన విషయాన్ని గుర్తించడం జరిగిందని తెలిపారు.
గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌లోని సాంకేతిక లోపాలను ఆసరాగా చేసుకొని కొందరు అక్రమాలకు పాల్పడిన ఘటనపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ధరణి పోర్టల్‌లో ఆడిటింగ్ విధానం లేకపోవడమే ఇలాంటి అక్రమాలకు ప్రధాన కారణమని ప్రాథమికంగా గుర్తించామని తెలిపారు.
ఈ ఘటనపై పూర్తిస్థాయి,లోతైన విచారణ జరిపించి బాధ్యులెవరో తేల్చి చట్టపరంగా అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.
అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కూడా అధికారులను ఆదేశించారు.ఈ అక్రమాల్లో రెవెన్యూ అధికారుల పాత్ర ఉందా లేదా అన్న అంశంపై కూడా లోతైన విచారణ జరపాలని,ఎవరైనా తప్పు చేసినట్టు తేలితే ఎంత పెద్దవారైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని మంత్రి తేల్చిచెప్పారు.
ధరణి పోర్టల్ అమలులోకి వచ్చిన నాటి నుంచి గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో జరిగిన అన్ని లావాదేవీలపై రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర ఆడిటింగ్ నిర్వహించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.
ప్రభుత్వ భూముల ఆక్రమణలు, ప్రభుత్వానికి రావలసిన ఒక్క పైసా సొమ్ము దుర్వినియోగం చేసినా సహించేది లేదని స్పష్టమైన హెచ్చరిక చేశారు.
ప్రజల సొమ్ముతో ఆడుకున్న వారిని చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షిస్తామని, ఇలాంటి అక్రమాలకు ఇకపై తావు ఉండదని మంత్రి స్పష్టం చేశారు.

# డిప్యూటీ మేయర్ ఇలాకాలో
# అక్రమ నిర్మాణాల జోరు..



- అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయలేని టౌన్ ప్లానింగ్ అధికారులు..
- ప్రజా ప్రతినిధుల పేరుతో అక్రమాలకు పూర్తి సహకారం..
- డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి డివిజన్లోనే జోరుగా అక్రమ నిర్మాణాలు..
- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు, పట్టించుకోని పాలకులు..




**ప్రజావినికిడి,(సికింద్రాబాద్):**
హైదరాబాద్ నగర పరిధిలోని సికింద్రాబాద్ సర్కిల్లో అక్రమ నిర్మాణాలు రోజురోజుకీ విస్తరిస్తున్నాయి. రెసిడెన్షియల్ అనుమతులతో భారీ అక్రమ భవనాలు నిర్మించి,ఆపై వాటిని కమర్షియల్ అవసరాలకు వినియోగించడం సాధారణమైపోయింది. అపార్ట్‌మెంట్లు,హాస్టళ్లు, షాపులు,క్లినిక్‌లు, అక్రమ షెడ్లలో గోడౌన్లు వరుసగా వెలుస్తున్న నియంత్రించాల్సిన టౌన్ ప్లానింగ్ విభాగం మాత్రం చేతులు దులుపుకుంటోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### రెసిడెన్షియల్ లో కమర్షియల్ వ్యాపారాలు..

జిహెచ్ఎంసి నిబంధనల ప్రకారం నివాస ప్రాంతాల్లో పరిమిత స్థాయిలోనే వాణిజ్య కార్యకలాపాలకు అవకాశం ఉంది. అయితే తార్నాక డివిజన్‌లో ఈ నిబంధనలు కాగితాలకే పరిమితమయ్యాయన్న ఆరోపణలు ఉన్నాయి.నివాస భవనాలుగా అనుమతి తీసుకుని,నిర్మాణం పూర్తయిన వెంటనే కమర్షియల్ వినియోగానికి మార్చడం సర్వసాధారణంగా మారింది.ఫలితంగా ట్రాఫిక్ సమస్యలు, పార్కింగ్ అవస్థలు,డ్రైనేజ్ బ్లాకేజీలు,శబ్ద కాలుష్యం పెరిగి స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తార్నాక లో డిప్యూటీ మేయర్ ఇంటి పక్కన ఇంత భారీ అక్రమ నిర్మాణం జరుగుతుంటే అధికారులు కూల్చివేతలు చేయకపోగా కనీసం సీజ్ కూడా చేయడం లేదంటే ఎంత భారీగా లంచాలు అందాయో అని స్థానికులు మండిపడుతున్నారు.




### నోటీసులు ఇవ్వాలి.. సెటిల్మెంట్ చేయాలి

అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు జారీ చేసిన దాఖలాలు ఉన్నప్పటికీ,వాటి తర్వాతి చర్యలు కనబడటం లేదన్నది ప్రధాన ఆరోపణ. నోటీసులు ఇచ్చిన భవనాలే యథవిధిగా కొనసాగుతుండటం అనేక సందేహాలకు తావిస్తోంది. దానితోపాటు సీజ్ చేసిన భవనాలలో యధావిధిగా నిర్మాణ పనులు జరగడం జరుగుతుందని సీతాఫలమండిలో ఒక భవనం సీజ్ చేసిన తరువాత బిల్డర్ దానిని అమ్మకానికి పెట్టారు అయితే వాస్తవానికి అది జి ప్లస్ టు అనుమతులు తీసుకొని 5 అంతస్తుల అక్రమ నిర్మాణం చేశారు.బిల్డర్ సీజ్ చేసిన బోర్డును తొలగించి నిర్మాణ పనులు పూర్తి చేసి రంగులు వేసి అమ్మకానికి పెట్టడంతో అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన బిల్డర్ అరుస్తున్నాడు అంటూ తప్పించుకుంటున్నాడు మన చట్టం ప్రకారం బిల్డర్ పై పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయాలి మరి టౌన్ ప్లానింగ్ అధికారులు చేయడం లేదంటే బిల్డర్ దగ్గర భారీగా దండుకున్నారా.? అంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు.సీజ్ చేయాల్సిన, కూల్చివేయాల్సిన నిర్మాణాలపై చర్యలు లేకపోవడంతో లి“నోటీసులు కేవలం రూపకల్పనకేనా.?”లి అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

### భారీగా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది..

సికింద్రాబాద్ టౌన్ ప్లానింగ్ విభాగంలో వ్యవహారమంతా కేవలం సెటిల్మెంట్ కోసమే జరుగుతుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.
టౌన్ ప్లానింగ్ వ్యవస్థ మొత్తం సెటిల్మెంట్లకే మారిపోయిందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అక్రమ షెడ్లు, నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకునే బదులు,లోపాయికారీ ఒప్పందాలతో వ్యవహారం ముగుస్తోందన్న విమర్శలు ఉన్నాయి. దీని వల్ల చట్టాన్ని పాటించే పౌరులు నష్టపోతుండగా, నిబంధనలు ఉల్లంఘించినవారికి లాభం చేకూరుతున్న పరిస్థితి నెలకొంది.
అక్రమ నిర్మాణాల వెనుక డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి పేరుని అధికారులు పలువురికి చెప్పడం తో అధికారులు వెనక్కి తగ్గుతున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి.దానితో సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలను అధికారులు కట్టడి చేయకుండా ప్రజాప్రతినిధుల పేరు చెప్పడం వెనుక అర్థం ఏమిటని ప్రజాప్రతినిధులు అయితే అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించాలా అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.లేక ప్రజాప్రతినిధుల పేరుతో అధికారులు వసూల్ దందా చేస్తున్నారా.? అన్నదానిపై జిహెచ్ఎంసి విజిలెన్స్ అధికారులే నిగ్గు తేల్చాలి మరి జిహెచ్ఎంసిలో విజిలెన్స్ అంటేనే హాస్యాస్పదంగా మారింది.వాళ్ళు అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న అధికారులను కట్టడి చేయగలరా.?

## మహిళా నారీమణి, నారి శక్తి గా ఓర్పు, నేర్పు,తో పాటు
# అన్యోన్యతకు ఆప్యాయతకు మారుపేరు


**ప్రముఖ సమాజ సేవకురాలు సావిత్రి పట్నాల -దేశ సంస్కృతి సాంప్రదాయాలు ఆచారాలను కాపాడడంలో పట్నాల**
**దేశభక్తిని ఇటు సమాజ సేవని అదేవిధంగా సంఘ సేవలలో ముందుండి నడిపిస్తున్న సావిత్రి**

**ప్రజావినికిడి,(హైదరాబాద్):జనవరి 11,**
ఆదర్శమూర్తి సమాజ సేవలోనే కాదు సాంస్కృతిక కళారంగాలలో అనునిత్యం ఎంతో నిమగ్నమై నిరంతరం ఎన్నో సేవ కార్యక్రమాలలో పాలు పంచుకొంటూ సేవా కార్యక్రమాలకు కృషి చేస్తున్న మంచి నాయకురాలు పట్నాల సావిత్రి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాము. అన్ని కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొని ప్రతిఒక్క విషయం పైన ఎంతో అవగాహనతో ఆలోచనతో మాట్లాడతారు. మహిళా నారీమణి నారి శక్తి గా ఓర్పు, నేర్పు,తో పాటు అన్యోన్యత, ఆప్యాయత అందరితో కలిసి మెలిసి ఎంతో అభిమానంగా ప్రతి ఒక్కరితో ఉంటారు. తన చిరునవ్వుతో ఎప్పుడు పలకరిస్తూనే ఉంటారు.చక్కటి వాక్చాతుర్యంతో కంఠపదంగా ధారాళంగా ఎ విషయాన్నైనా చక్కగా మాట్లాడతారు. ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటారు.
దేశ సంస్కృతి సాంప్రదాయాలు ఆచారాలను కూడా చక్కగా పాటిస్తూ మన సంస్కృతిని ఆచారాలను ఎప్పటికీ మర్చి పోవద్దని భావితరాల వారసులుగా ఉన్న ప్రతి ఒక్కరూ పాటించాలని చెబుతుంటారు అటు దేశభక్తిని ఇటు సమాజ సేవని అదేవిధంగా సంఘ సేవలలో కూడా అద్భుతమైనటువంటి కార్యక్రమాలకు కృషి చేస్తున్నారు. కుల,మత, జాతి,విభేదాలు ప్రాంత విభేదాలు లేకుండా ఎంతోమంది..నిరుపేద పిల్లలకు విద్య కోసం పుస్తకాలు,అన్నదాన కార్యక్రమాలు నిత్యవసర సరుకులు వస్త్ర దానాలు వీరు స్వచ్ఛందంగా సొంత ఖర్చులతో అందిస్తున్నారు. ఎంతోమంది కుటుంబాలని ఆదుకుంటూ ఆరోగ్య సమస్యలను.. కుటుంబ సమస్యనను దగ్గరుండి





చూసుకొని అండగా నిలబడి కొన్ని నిరుపేద కుటుంబాలకి భరోసాగా నిలబడుతున్న మీ నిస్వార్ధమైన స్వచ్ఛమైన మంచి మనసుకు కృతజ్ఞతలు అమ్మ సమాజానికి బాధ్యతగా సేవలు అందిస్తున్నారు. సంగీతం, సాహిత్యం, కవి సమ్మేళనాలలో చురుగ్గా పాల్గొని మీ ప్రతిభకు ఎన్నో బిరుదు పురస్కారాలను పట్టాభిషేకాలను అందుకున్నారు.ఎన్నో సాంస్కృతిక కళా రంగాలలో అద్భుతమైన కార్యక్రమాల ఏర్పాటుకు కృషి చేస్తున్నారు.మీకున్న చక్కటి ఆలోచన విధానంతో ఎంతోమందికి మోటివేషన్ ఇచ్చి ఎన్నో కుటుంబాలకి మార్గదర్శికగా నిలబడ్డారు.ఏ ప్రోగ్రాం కి పిలిచిన మీ వంతుగా సహాయ సహకారాలు అందిస్తూ ఎన్నో బాధ్యత గల విషయాలను మీ చక్కటి వాక్చాతుర్యంతో అద్భుతంగా




మాట్లాడి ప్రతి ఒక్కరి అభిమానాన్ని పొందారు.
మీలో రాణి రుద్రమదేవి,ఝాన్సీ లక్ష్మీబాయి, సావిత్రిబాయి పూలే ఎంతోమందిని
ఆదర్శస్ఫూర్తిని ఆశయాలను జయించే విధంగా సంఘసంస్కర్తలు మహిళా వీరనారి మణులు ఉద్యమకారిణీలఅడుగు జాడలలో మీరు కనిపిస్తున్నారు.
బహుముఖ ప్రజ్ఞాశాలి, సంఘసేవాభిలాషి, ఆదర్శమహిళ, కళాకారిణి శ్రీమతి పట్నాల సావిత్రి కి జన్మదిన శుభాకాంక్షలు.చెరగని చిరునవ్వుతో అందరికీ పలకరిస్తారు మీరు ఎప్పుడు ఆనందంగా సంతోషంగా ఉండాలని నిండు నూరేళ్లు హాయిగా జీవించాలని మీకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకుంటున్నాను.మీ శ్రేయోభిలాషి శ్రీనివాస్ గౌడ్

## గడ్డి అన్నారంలో ఘనంగా ముగ్గుల పోటీలు



**ప్రజావినికిడి, (హైద్రాబాద్):** గడ్డి అన్నారం డివిజన్ శ్రీ కోదండరాం నగర్ కాలనీలోమహిళలకు భారీస్థాయిలో ముగ్గుల పోటీలను గడ్డి అన్నారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ కౌన్సిలర్ ప్రేమ్ నాథ్ ఆధ్వర్యంలో భారీగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పలు కాలనీలకు చెందిన మహిళలు, యువతులు భారీగా, ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల ముగ్గులతో వీధులను కళాత్మకంగా తీర్చిదిద్దారు.శ్రీ శ్రీ శ్రీ త్రిదండి అష్టాక్షరి జీయర్ స్వామి చేతుల మీదుగా మొదటి బహుమతి అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ ప్రేమ్ నాథ్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బబ్బురిఆనంద్ కుమార్ గౌడ్, కుక్కుట్లపల్లి సత్యనారాయణ, ఒక్కలంకశ్రీనివాస్,రామేశ్వర్,రాజు గౌడ్,అనిల్,వికాస్, విజయలక్ష్మి, సమ్మపద్మ,. ఈ పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన జయప్రదం చేసిన ప్రతి ఆడపడుచుకు పేరుపేరునా ధన్యవాదాలు. అందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## అంధుల అక్షర ప్రదాత డాక్టర్ లూయిస్ బ్రెయిల్ 217వ జయంతి



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్) ప్రతినిధి, జనవరి11,**ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డబుల్ బెడ్ రూమ్ దీపు బ్లైండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలో పాల్గొని కేక్ కట్ చేసి వారికి చక్కటి రుచికరమైన బిర్యానిని ఏర్పాటుచేసినటిపిసిసి ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి,అదేవిధంగా జక్కిడి సత్య తేజ రెడ్డి ఈ సందర్భంగా జక్కిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ,కంటి చూపులేని సోదర సోదరీమణులు అందరూ డా.లూయిస్ బ్రెయిల్ అందించిన లిపితో జ్ఞానం,విద్య తో సమాజంలో స్వయంకృషితో శక్తిని నిరూపించుకుంటున్నందుకు చాలా సంతోషం అని కొనియాడారు.డాక్టర్ లూస్ బ్రెయిల్ కంటి చూపు లేని వారికి అక్షరాల వెలుగునిచ్చి ఆత్మవిశ్వాసం, సమానత్వం స్వతంత్ర ను అందించారని అన్నారు.దృష్టిలోపం ఉన్న వ్యక్తికి విద్యా, ఉపాధి,సాంకేతికత సమాన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో దీపు బ్లైండ్ అసోసియేషన్ వారు కాంగ్రెస్ కార్యకర్తలు శ్యామల్ రెడ్డి,రాజ శేఖర్ రెడ్డి, బాలరాజు,గంట శ్రవణ్,జానీ,జకీర్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో ముగ్గుల పోటీల కార్యక్రమం

**ముఖ్య అతిథులుగా శ్రీమతి దేవిరెడ్డి కమల సుధీర్ రెడ్డి**

**ప్రజావినికిడి,(చైతన్యపురి)ప్రతినిధి, జనవరి11,**
సంక్రాంతి సంబారాల్లో బాగంగా ఆదివారం రోజు ఎల్బీనగర్ నియోజకవర్గంలోని చైతన్యపురి డివిజన్ పరిధిలోని విద్యుత్ నగర్ కాలనీ నందు చైతన్యపురి డివిజన్ యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో ముగ్గుల పోటీల కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా జయ చంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ శ్రీమతి దేవిరెడ్డి కమల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.ముగ్గుల పోటీలు,ముచ్చట గొలుపు గొబ్బెమ్మలు,పతంగుల రెపరెపలతో సంక్రాంతి సందడి మొదలైంది.చిన్నారులు ఎంతో ఉత్సహంగా పంతగులు ఎగురవేస్తూ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా కమల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి



పండించిన పంట ఇళ్లకి చేరే సమయం ఇది.ధాన్యలక్ష్మికి స్వాగతం చెప్పేందుకు ఇంటి ముందు అందమైన రంగవల్లులు దర్శనమిస్తాయి.చిన్న పిల్లల దగ్గర నుంచి పెద్దవాళ్ళ వరకు ముగ్గుల్లో గొబ్బెమ్మలను పెట్టి పూలతో అలంకరించి పాటలు పాడతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మీనారాయణ గౌడ్,శోభ రాణి, ప్రసాద్,రంగేశ్వరి, నాగలక్ష్మి,జయశ్రీ, జ్యోతి, రేణుక,శైలజ, విజయ గౌడ్,రామాదేవి, విజయలక్ష్మి,కాలనీ మహిళా నాయకులు అర్చన,కవిత, స్వాతి, అనురాధ, సయిదా,సనుత, నాయకులు గాయత్రి వెంకటేష్, సాయి ప్రశాంత్,ఆర్కె, చిన్నారి, జలంధర్,వరప్రసాద్,పులి కిరణ్, నరేష్,గణేష్,శ్రీధర్, సంతోష్, మహిళలు,తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## వడ్డేరులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి



**ప్రజావినికిడి,(హిమాయత్ నగర్):** వడ్డేరులకు రాజకీయంగా ప్రాతినిధ్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ బిసి జేఏసీ చైర్మెన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరారు.స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి వడ్డెర కులం నుండి ఒక్కరు మాత్రమే ఎమ్మెల్యే అయ్యారన్నారు. హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జాతీయ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న 219వ జయంతి వేడుకలను నిర్వహించారు. జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు పిట్ల శ్రీధర్ తో కలిసి జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ,వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం హర్షించదగిన విషయమన్నారు. ఓబన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. బిసి బంధు తరహాలో వడ్డెర బంధు పేరిట 100 శాతం సబ్సిడీతో మిషనరీను అందించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.చట్ట సభలలో ఒడ్డెరులు ప్రవేశించాలంటే ఐక్యంగా ఉండాలని జాజుల సూచించారు. పిట్ల శ్రీధర్ మాట్లాడుతూ,వచ్చే జయంతి నాటికి ట్యాంక్ బండ్ పై ఓబన్న విగ్రహాన్ని ప్రతిష్టించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్లు బడ్జెట్ కేటాయించాలన్నారు. వడ్డేరులకు ప్రభుత్వం కేటాయించిన జీవో ప్రకారం మైనింగ్ క్వారీ, కాంట్రాక్ట్ లో 20 శాతం వడ్డేరులకు రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు పిట్ల శ్రీధర్, జాతీయ ప్రధాన కార్యదర్శి కుంచాల ఏడుకొండలు, రూపాణి లోకనాథం,గ్రేటర్ అధ్యక్షులు బోదాసు రవి,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వేముల భవాని,గ్రేటర్ అధ్యక్షురాలు మక్కల ధన లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సంతా.. మా ఊరి సంత..

### అయ్యవారిపల్లిలో ఆదివారం సంత ప్రారంభం.. - సంతను ప్రారంభించిన సర్పంచ్ గోటిక గోపాల్ రెడ్డి..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** వారానికి సరిపడ సరుకులు కూరగాయలు ఇతర వస్తువులు కొనుక్కునే విధంగా ఏర్పాటు చేసిన అంగడి (సంత) ను అయ్యవారిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్,రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు గోటిక గోపాల్ రెడ్డి ప్రారంభించారు.ఫరుక్ నగర్ మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామంలో ఆదివారం పూట నూతనంగా సంతను ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామంలో కూరగాయలను స్వయంగా కొని వ్యాపారస్తులను ప్రోత్సహించారు.ఇకపై ప్రతి ఆదివారం సంతను ఏర్పాటు చేసే విధంగా వ్యాపారస్తులతో మాట్లాడి ప్రోత్సాహం అందిస్తామని,గ్రామ అంగడి కోసం వారికి గ్రామపంచాయతీ నుండి అవసరమైన వనరులను సమకూర్చుతామని గోపాల్ రెడ్డి తెలిపారు. ఈ గ్రామానికి చెందినవారే కాకుండా చుట్టుప్రక్కల గ్రామాలవారు కూడా ఉత్సాహంగా సంతకు వస్తారనీ తాము తెచ్చిన వస్తువులను అమ్మివేసి తమకు కావలసిన వస్తువులను కొనుక్కొంటారనీ తెలిపారు.ప్రాచీనమైన వస్తు మార్పిడి పద్ధతి దీని నుంచే సంత మొదలయ్యిందనీ పేర్కొన్నారు.దూర ప్రాంతాలకు వెళ్ళి కొనుక్కొనే వాటి కంటే సంతలో దొరికే వస్తువుల ధరలు సాధారణంగా తక్కువగా ఉంటాయనీ దీనివల్ల కాలయాపన జరగాలని అదేవిధంగా రైతుల నుండి నేరుగా కొనుక్కోవడం ద్వారా రైతులు కూడా వ్యాపారపరంగా లబ్ధి పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. మన ప్రాంతంలో నిర్దుష్టమైన వస్తువుల కోసమే ప్రత్యేకంగా జరిగే సంతలు కూడా ఉంటాయనీ ఉదాహరణకు పశువుల సంత,చేపల సంత,పశీడ్ల సంత మొదలైనవి ఉన్నాయని వాటిని ఆదర్శంగా తీసుకొని అయ్యవారిపల్లిలో వారపు సంత జరగడం విశేషం అని అన్నారు.సంత నిర్వహణకు గ్రామ పంచాయితీ కావలసిన అన్ని ఏర్పాట్లు చేస్తుందనీ సంత పెరిగితే వారికి గుడారాలకు స్థలాలు కేటాయిస్తుందనీ వివరించారు.

ఇన్ని విధాలుగా గ్రామంలో అందరికీ ఉపయోగపడే సంత గురించి అందరూ ఎదురుచూసే విధంగా భవిష్యత్తులో మరిన్ని ఏర్పాటు చేసి రైతులకు ప్రోత్సహిస్తామని తెలిపారు.

# తొలి స్వాతంత్ర సమరయోధుడు వడ్డెర ఓబన్న..

### సైరా నరసింహారెడ్డి తో కలిసి పోరాటం.. -ఆయనకు గుర్తింపునిచ్చిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు..

### వడ్డెర కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలి.. - రంగారెడ్డి జిల్లా వడ్డెర స్టూడెంట్ యూనియన్ అధ్యక్షుడు వడ్డే దేవేందర్..




**ప్రజావినికిడి,(షాద్ నగర్):** తొలి స్వాతంత్ర సమరయోధుడుగా వడ్డెర ఓపన్నకు ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వడం సంతోషకరమని వడ్డెర స్టూడెంట్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వడ్డెర దేవేందర్ అన్నారు. వడ్డెర ఓపెన్ ద జయంతిని పురస్కరించుకొని పట్టణ కూడలిపై ఆయనకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,ఈరోజు అన్ని కలెక్టరేట్లలో ఆయన జయంతి ఉత్సవాలను జరపడం సంతోషకరమన్నారు. అదేవిధంగా రవీంద్రభారతిలో మంత్రుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందని వెల్లడించారు.వడ్డెర ఓబన్న స్వాతంత్ర సమరంలో సైరా నరసింహారెడ్డి తో కలిసి పోరాడిన మొదటి వ్యక్తి అని కొనియాడారు. ఎంతోమంది తెల్లదొరల ప్రాణాలను తీసి దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన మహాయోధుడని కొనియాడారు.ఆయన జయంతి కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించడం సంతోషకరమని అన్నారు.అయితే వడ్డెర కులాలను 14 రాష్ట్రాలలో ఎస్సీలుగా గుర్తించినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఇప్పటికీ గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వడ్డెర కులస్తులను ఎస్సీ జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చారని,ఆహామీని వెంటనే నెరవేర్చాలని కోరారు.అదేవిధంగా వడ్డెర కులాల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ మేరకు మంత్రులకు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందజేయనున్నట్లు వెల్లడించారు.

## షాద్ నగర్ పోలీసు శాఖలో ఖాళీలు భర్తీ చేయండి

### షాద్ నగర్ నియోజకవర్గ సమస్యలను సీపీ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నియోజకవర్గంలోని ఆరు మండలాలను రెండు మున్సిపాలిటీలను ఒక డివిజన్ ఏర్పాటు చేసి పోలీసు శాఖ సేవలను విస్తృతం చేయాలని, పోలీసు ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు.కొంగరకలాన్ ఐడిఓసి కార్యాలయంలో షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఫ్యూచర్ సిటీ సీపీగా నియమితులైన సుధీర్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.షాద్ నగర్ నియోజక వర్గంలోని అన్ని పోలీస్ స్టేషన్ లలో 50 శాతం కానిస్టేబుల్ మరియు హెడ్ కానిస్టేబుల్ ఖాళీ ఉన్నాయని సీపీ దృష్టికి తీసుకెళ్ళారు ఖాళీలను త్వరగా భర్తీ చేయాలని కోరారు. షాద్ నగర్ నియోజక వర్గంలో ఉన్న 6 మండలాలు,2 మున్సిపాలిటీ లను ఒక డివిజన్ గా ఏర్పాటు చేయాలని కోరారు.పరిపాలన సౌలభ్యం దృష్ట్యా నియోజకవర్గం అంతా ఒక డివిజన్ గా ఉంటే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.గతంలో కొత్తూరు,నందిగామ మండలాలు శంషాబాద్ డివిజన్ భాగంగా ఉండటం,మిగిలిన మండలాలు షాద్ నగర్ డివిజన్ ఉండటం మూలంగా పరిపాలన సౌకర్యవంతంగా లేకుండా గందరగోళంగా ఉండేదని పేర్కొన్నారు.

## ఆర్ఎస్ఎస్ మహిళా సేవిక సమితి ఆధ్వర్యంలో నగర పాద సంచాలన

### ప్రతి ఏడాది సంక్రాంతి సందర్భంగా నిర్వహించే కార్యక్రమం.





**ప్రజావినికిడి,(షాద్ నగర్)**పట్టణం నియోజక వర్గ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి మహిళలు,విద్యార్థినిలు భారీగా హాజరవుతారు.ఈ రోజు కార్యక్రమంలో భాగంగా షాద్ నగర్ పట్టణం లో శిశు మందిర్ నుండి బయలు దేరి వివిధ మార్గాల్లో నుండి వచ్చి ముఖ్య కూడలి వద్ద భారీగా చేరుకుని అక్కడ నుండి కన్యకా పరమేశ్వరి ఆలయానికి చేరుకుంటారు.ఈకార్యక్రమంలో జిల్లా కార్యవాహిక్ నాగిళ్ల అరుణ,జిల్లా సహాయ కార్యవాహిక్, కే.పద్మ,నగర కార్యవాహిక నీరజ,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు గంతల భాగ్యవతి,ఉపాధ్యాయురాలు విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా బీసీ సేనను బలపరుస్తాం :ప్యాట జయ శ్రీకాంత్



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**జాతీయ బీసీ సేన షాద్ నగర్ టౌన్,అధ్యక్షురాలు కమ్మరి సరస్వతి ఆధ్వర్యంలో బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ అలాగే రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీను ఆదేశాల మేరకు షాద్ నగర్ టౌన్ లో నాలుగో వార్డు రామ్ నగర్ కాలనీ లో బీసీ సేన మహిళ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కమిటీలో వార్డు అధ్యక్షురాలుగా అనసూయ ఉపాధ్యక్షురాలుగా అలివేలు కార్యదర్శిగా ఎస్ మానస ప్రధాన కార్యదర్శిగా సిప్రభ కోశాధికారిగా ఎంమంజుల ను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా షాద్ నగర్ నియోజకవర్గం ఇన్చార్జి జయ శ్రీకాంత్ మాట్లాడుతూ, ఇప్పటివరకు అన్ని మండలాలలో బీసీ సేన కమిటీలు ఏర్పాటు చేయటం జరిగింది అలాగే ఇప్పుడు షాద్ నగర్ టౌన్ లో ప్రతి వార్డులో కమిటీలు ఏర్పాటు చేస్తూ మహిళల్లో రాజకీయంగా సామాజికంగా చైతన్యం తేవడానికి మా వంతు కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో షాద్ నగర్ టౌన్ కార్యదర్శి పద్మ మూడవ వార్డు అధ్యక్షురాలు కే.శారద మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలుగుజాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డ సూపర్ స్టార్ కృష్ణ

### ఆంధ్రప్రదేశ్ మంత్రి కొల్లు రవీంద్ర - విజయవాడ లెనిన్ సెంటర్‌లో సూపర్ స్టార్ కృష్ణ విగ్రహా ఆవిష్కరణ

### ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు,ఎంపీ కేశినేని శివనాథ్ హాజరు..

### హీరో జయ కృష్ణ, గద్దె రామ్మోహన్, బోండా ఉమా,బుద్ధ వెంకన్న తదితరులు

### కృష్ణ మహేష్ ప్రజాసేన ఆల్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండి ఖాదర్ గోరి ఆధ్వర్యంలో వందలాది మంది అభిమానుల హాజరు







**ప్రజావినికిడి,(విజయవాడ):** తెలుగుజాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డ సూపర్ స్టార్ కృష్ణ అని ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర ప్రశంసించారు. కృష్ణని చూస్తే అల్లూరి సీతారామరాజు గుర్తొస్తుంటారని కొనియాడారు.(ఆదివారం) విజయవాడ లెనిన్ సెంటర్‌లో సూపర్ స్టార్ కృష్ణ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర,ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు,ఎంపీ కేశినేని శివనాథ్,హీరో జయ కృష్ణ,గద్దె రామ్మోహన్,బోండా ఉమా,బుద్ధ వెంకన్న తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడారు.కృష్ణ మహేష్ ప్రజాసేన ఆల్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండి ఖాదర్ గోరి ఆధ్వర్యంలో వందలాది మంది అభిమానులు తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి హాజరయ్యారు.విజయవాడ నడిబొడ్డులో కృష్ణ విగ్రహాన్ని పెట్టుకోవడం చాలా సంతోషంగా ఉందని ముఖ్య అతిథులు వ్యాఖ్యానించారు. తెలుగుజాతి ఉన్నంతవరకు కృష్ణ పేరు నిలిచి ఉంటుందని తెలిపారు. కృష్ణతో ప్రతి ఒక్క హీరోకి విడదీయలేని అనుబంధం ఉందని చెప్పుకొచ్చారు.మూవీ పోస్టర్‌ను చూసి ఆయా సినిమాలకు వెళ్లామంటే అది ఒక కృష్ణకే దక్కుతుందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

**350 సినిమాలు చేసిన గొప్ప నటుడు కృష్ణ: రఘురామ కృష్ణంరాజు**

హీరో కృష్ణను మించిన సూపర్ స్టార్ మరొకరు ఉండరని ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు వ్యాఖ్యానించారు. అతి తక్కువ కాలంలో 350 సినిమాలు చేసిన గొప్ప నటుడు కృష్ణ అని ప్రశంసించారు.మూడో తరం వారసుడిగా రమేశ్‌బాబు కొడుకు జయకృష్ణ వస్తున్నారని తెలిపారు.ప్రముఖ నిర్మాత అశ్వనీదత్ బ్యానర్‌లో జై కృష్ణ నటించడం చాలా సంతోషంగా ఉందని రఘురామ కృష్ణంరాజు వెల్లడించారు.కృష్ణకు విజయవాడతో ఎంతో అనుబంధం ఉందని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. నటుడు మహేశ్‌బాబు లాగే..కృష్ణ మనువడు జై కృష్ణ కూడా సూపర్ స్టార్ తరహాలో పేరు తెచ్చుకుంటారని ప్రశంసించారు. ఈనాడు సినిమా ఇక్కడే షూటింగ్ జరిగిందని గుర్తుచేశారు. ఈనాడు సినిమా ద్వారా కృష్ణ రాష్ట్ర రాజకీయాల చరిత్రనే మార్చేశారని ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

**కృష్ణ అభిమానుల రికార్డ్**

భారతదేశంలో సూపర్ స్టార్ కృష్ణ అభిమానులు మాదిరి మరే హీరోకి ఇంత మంది అభిమానులు ఉండరని ఇది ఆల్ టైం రికార్డ్ అని కృష్ణ మహేష్ ప్రజాసేన ఆల్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండి ఖాదర్ గోరి అన్నారు. విజయవాడ కార్యక్రమానికి తెలంగాణ నుండి ఆయన ప్రత్యేకంగా హాజరయ్యారు.ఐదు దశాబ్దాలుగా హీరో కృష్ణకు ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ మరే హీరోకు లేదని తెలుగు సినీ ఇండస్ట్రీకి ఆయన చేసిన సేవలు కూడా ఏ హీరో చేయలేదని ఆయన చెప్పారు.ప్రతి సంవత్సరం ప్రతిరోజు మూడు పూటలు షూటింగ్ చేసి కార్మికులకు కల్పవృక్షంగా సూపర్ స్టార్ కృష్ణ రాణించారని అన్నారు.

# నారా "భువనేశ్వరి"కి అవార్డు ప్రశంసనీయం

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు.. - పాడి ప్రగతిలో 'భువన' విజయం..**

**నారా భువనేశ్వరీకి అవుట్ స్టాండింగ్ డెయిరీ ప్రొఫెషనల్ అవార్డు పట్ల అభినందనలు.. - భువనేశ్వరికి పురస్కారంపై హర్షం..**






**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
రాష్ట్ర ప్రగతి లక్ష్యంగా తలచి..సాఫ్ట్వేర్ రంగంతో నిరుద్యోగ సమస్యను గెలిచి.. అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణ ముఖ్యమంత్రిగా అద్భుతాలు సృష్టించాడు చంద్రబాబు నాయుడు..ఇక్కడ పాడి ప్రగతి ఆశయంగా డెయిరీ రంగాన్ని దేశవ్యాప్తంగా అభివృద్ధి చేసి ఆయనకు తగిన జోడి అని నిరూపించుకున్నారు నారా భువనేశ్వరి అని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే,టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు ప్రశంసించారు.డెయిరీ రంగంలో తాను చేసిన అభివృద్ధికి గాను ఇండియన్ డైరీ అసోసియేషన్ సౌత్ జోన్ ద్వారా అవుట్ స్టాండింగ్ డైరీ ప్రొఫెషనల్ అవార్డును నర భువనేశ్వరి అందుకోవడం పట్ల మాజీ ఎమ్మెల్యే బక్కని హర్షం ప్రకటించారు. కేరళ రాష్ట్రంలోని కాళీకోడు ట్రేడ్ సెంటర్లో 2026 ప్రారంభ సభలో ఈ అవార్డును ఆమె స్వీకరించారనీ హెరిటేజ్ ఫుడ్ సంస్థ ద్వారా గ్రామ గ్రామాలలో పాడి అభివృద్ధికి ఆమె చేసిన కృషి కి దక్కిన ఫలితమిది. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు నారా భువనేశ్వరీకి పురస్కారం వరించడంపై అభినందనలు తెలిపారు.ఉమ్మడి పాలమూరు జిల్లాలోని కోస్గి,కొడంగల్ తదితర ప్రాంతాలలో ఆమె వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధి కోసం కృషిచేసి రైతుల అభ్యున్నతికి తన వంతు కృషి చేయడం విశేషం అని బక్కని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

**ఆమె అడుగులు ఆదర్శవంతం..**

పాడి పరిశ్రమల అభివృద్ధి దిశగా హెరిటేజ్ పరిశ్రమ ద్వారా నారా భువనేశ్వరి వేసిన అడుగులు ఆదర్శవంతమని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు.ఆమెకు ప్రతిష్టాత్మక ఔట్ స్టాండింగ్ డెయిరీ ప్రొఫెషనల్ అవార్డు రావడం హర్షనీయమని అన్నారు.నారా చంద్రబాబునాయుడు కుటుంబానికి మొదటి నుంచి రైతుల పట్ల అభిమానం ఉందని, వ్యవసాయంతో పాటు వ్యవసాయ అనుబంధ వనరుల ద్వారా రైతులకు భవిష్యత్తు ఉంటుందని భావించి ఆమె ఈ రంగం వైపు దృష్టి సారించి రైతులలో చైతన్యం తీసుకువచ్చారని ప్రశంసించారు.ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఆమె పాడి అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు చేపట్టారని ఆ కార్యక్రమాలకు తాను కూడా హాజరయ్యానని ఆ సమయంలో తను జిల్లా టిడిపి అధ్యక్షుడిగా పనిచేసినట్లు గుర్తు చేశారు.అదేవిధంగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా టిడిపిలోనే అప్పుడు ఉన్నారని ఈ సందర్భంగా జ్ఞాపకం తెచ్చారు.ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. హెరిటేజ్ సంస్థ అంటే కేవలం వ్యాపార పరమైన సంస్థ కాదని, వాడిని అభివృద్ధి చేసే విధంగా రైతులకు దిశా నిర్దేశం చేసే ఒక సామాజిక సేవ సంస్థ అని ఆయన వెల్లడించారు.గతంలో కోస్గిలో జరిగిన కార్యక్రమంలో ఆమె రైతులను పాడి పరిశ్రమల దిశగా ప్రోత్సహించేందుకు గాను 129 మంది రైతులకు పాడి పశువుల కొనుగోలు నిమిత్తం 78 లక్షలు చెల్లించారని ఆయన గుర్తు చేశారు. రైతులకు సేవ చేస్తే అది దేశానికి చేసినట్లేనని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు.ఈ ప్రాంతానికి నారా భువనేశ్వరి కూడా సేవ చేసిన రోజులు మరువలేనివని బక్కని గుర్తు చేశారు.

# రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం,అధ్యక్షుడిగా మధురాపూర్ సర్పంచ్ శివశంకర్ రెడ్డి (శివారెడ్డి)..

**జిల్లా ఉపాధ్యక్షుడిగా అయ్యవారిపల్లి సర్పంచ్ గోటికె గోపాల్ రెడ్డి.. -జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షురాలుగా మాధవి రామ్ రెడ్డి..**

**జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శిగా మూడవత్ శ్రీను నాయక్ - రాష్ట్ర అధ్యక్షుడు చింపుల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎంపిక..**

**గ్రామాల అభివృద్ధియే లక్ష్యంగా ముందుకు సాగుతాం - రాష్ట్ర అధ్యక్షుడు**

**రంగారెడ్డి జిల్లా నూతన కమిటీని విడుదల చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాదేపల్లి సిద్ధార్థ**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** ప్రజల మన్ననలు పొంది నిన్న పల్లెకు ప్రథమ పౌరులై నిలిచారు.ఈ రోజున సాటి సర్పంచుల మన్ననలు పొంది వారికి సారథులుగా గెలిచారు.. తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో ఈ నెల 10, 11వ తేదీలలో రంగారెడ్డి జిల్లా పరిషత్ హాలులో జరిగిన "జిల్లా సర్పంచుల చైతన్య సదస్సు"లో పెద్ద ఎత్తున హాజరైన సర్పంచుల మధ్య ఈ ఎంపిక జరిగింది.జిల్లా అధ్యక్షుడిగా షాద్ నగర్ నియోజక వర్గం మధురాపురం గ్రామానికి చెందిన సర్పంచ్ లక్నాపురం శివశంకర్ రెడ్డి (శివారెడ్డి), కార్యనిర్వహక అధ్యక్షురాలుగా మాధవి రామ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడిగా అయ్యవారిపల్లి గ్రామ సర్పంచ్ గోటికె గోపాల్ రెడ్డి,అదేవిధంగా జక్క రవీందర్ రెడ్డి,బొప్పిడి గోపాల్ ఎన్నికయ్యారు. ఇక ప్రధాన కార్యదర్శులుగా ఈ.రవి,జే.పద్మకృష్ణ, కార్యనిర్వాహ కార్యదర్శిగా మూడావత్ శీను ఎన్నికయ్యారు. వీరు ఎంపిక జిల్లాలోని ఆ సర్పంచుల సమక్షంలో ఏకగ్రీవంగా జరగడం విశేషం..రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం నూతన కమిటీని తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్స్ రాష్ట్ర అధ్యక్షుడు చింపుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బాదేపల్లి సిద్ధార్థ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు చింపుల సత్యనారాయణ రాష్ట్ర కార్యదర్శి బాదేపల్లి సిద్ధార్థ తదితరులను అయ్యావారిపల్లి గ్రామ సర్పంచ్ గోపాల్ రెడ్డి రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం ఘనంగా సన్మానించారు.

**సారధులే వారధులు..రాష్ట్ర అధ్యక్షుడు చింపుల సత్యనారాయణ**

సారధిగా మాత్రమే కాకుండా అటు ప్రభుత్వానికి,ఇటు సర్పంచులకు వారధిగా నిలిచి ప్రభుత్వం ద్వారా నిధులు సాధించి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి వెన్నుముకగా నిలవాలని రాష్ట్ర అధ్యక్షుడు చింపుల సత్యనారాయణ పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన సంఘం నాయకులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, పంచాయతీలు అభివృద్ధి చెందితే గ్రామాలు సర్వాంగ సుందరంగా తయారవుతాయని, తద్వారా వ్యవసాయం, కుటీర పరిశ్రమలు పెరిగి దేశం అభివృద్ధి వైపు పయనిస్తుందని ఆయన పేర్కొన్నారు. నాయకులుగా ఎన్నికైన వాళ్ళు చిత్తశుద్ధితో ముందడుగు వేసి సర్పంచుల సమస్యలపై పోరాడాలని, గ్రామ ప్రజలకు అండగా నిలవాలని కోరారు. ప్రభుత్వాల ద్వారా నిధులు సేకరించే విషయంలో కలిసికట్టుగా పోరాటం చేసేందుకు ముందుకు రావాలని స్పష్టం చేశారు.

**చిత్తశుద్ధితో పనిచేస్తా..జిల్లా అధ్యక్షుడు శివశంకర్ రెడ్డి..**

సర్పంచులకు నిరంతరం అండగా ఉండి చిత్తశుద్ధితో పనిచేస్తానని జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన శివ శంకర్ రెడ్డి (శివారెడ్డి) అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వాల సహకారం ఎంతో అవసరం అని,లేదంటే గ్రామాలు అభివృద్ధి చెందడం సాధ్యం కాదని అభిప్రాయపడ్డారు. అందుకే గ్రామీణ ప్రాంతాలలో సకాలంలో నిధులు అందేలా ప్రభుత్వంతో పోరాటం చేస్తామని ఆయన అన్నారు.తనకు అవకాశం ఇచ్చి ముందుకు నడిపిన సహచర సర్పంచులకు,రాష్ట్ర కమిటీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**పదవికి న్యాయం చేస్తా..కార్యనిర్వాహక అధ్యక్షురాలు మాధవి రామ్ రెడ్డి..**

తనను నమ్మి ఇచ్చిన పదవికి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానని కార్యనిర్వాహక అధ్యక్షురాలిగా ఎన్నికైన మాధవి రామ్ రెడ్డి అన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా అంకితభావంతో పనిచేస్తామని, అదేవిధంగా సహచర సర్పంచ్ లను కూడా అదే మార్గంలో నడిపించి ఆదర్శంగా ఉంటామని వెల్లడించారు.రాష్ట్ర కమిటీ తీసుకున్న ఏ నిర్ణయాన్ని అయినా ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తామని ఆమె స్పష్టం చేశారు.

# నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేసిన ఉప్పల శ్రీనివాస్ గుప్త




**ప్రజావినికిడి,(బాచుపల్లి):**
బాచుపల్లి డివిజన్ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ టీం విస్తరించడం జరిగింది. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ శ్రీ ఉప్పల శ్రీనివాస్ చేతుల మీదుగా బాచుపల్లి డివిజన్ అధ్యక్షులు నవీన్ కుమార్ సమక్షంలో జరిగిందీ.అనంతరం ఉప్పల శ్రీనివాస్ గుప్త కు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో బాచుపల్లి డివిజన్ సభ్యులు సాగర్ రవీందర్ కిరణ్ శ్రవణ్ మహిళా సభ్యురాలు సుష్మ సంధ్య కృష్ణవేణి పాల్గొన్నారు.గ్రేటర్ హైదరాబాద్ యూత్ మీడియా కమిటీ చైర్మన్ గా లక్ష్మణ్ గుప్తాని నియమించడం జరిగింది. ప్రగతి నగర్ ఇంటర్నేషనల్ వైశ్యా ఫెడరేషన్ అధ్యక్షులుగా అజయ్ కుమార్ నియమించడం జరిగింది.ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ గ్రేటర్ హైదరాబాద్ యూత్ మీడియా కమిటీ చైర్మన్ గా లక్ష్మణ్ గుప్తా ప్రగతి నగర్ ఇంటర్నేషనల్ వైశ్యా ఫెడరేషన్ అధ్యక్షులుగా అజయ్ కుమార్

బాచుపల్లి డివిజన్ మీడియా కమిటీ చైర్మన్గా కిరణ్, బాచుపల్లి డివిజన్ మహిళ ఉపాధ్యక్షురాలుగా సంధ్య రాణి, జాయింట్ సెక్రటరీగా సుష్మ ,ఆర్గనైజింగ్ సెక్రటరీగా స్వాతి, కల్చరల్ కమిటీ చైర్మన్గా కృష్ణవేణి తదితరులకు నియామక పత్రాలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐవి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బా చంద్రశేఖర్ గుప్త ,ఐవిఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లోకేష్ గుప్త,మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సంభు పాండు గుప్త తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో ఐక్యత స్నేహపూర్వక సంబంధాలు మెరుగుపడతాయి



**ప్రజావినికిడి,(కొత్తూరు):** మునిసిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో ఉన్న క్రీడాకారులకు అదేవిధంగా యువతకు అండగా ఉంటా,క్రీడల పోటీలతో ఐక్యత, స్నేహబంధాలు మెరుగుపడతాయి అని రణధీర్ గౌడ్ అన్నారు.కొత్తూరు మున్సిపాలిటీ తిమ్మపూర్ లోక్రీడల పోటీలతో క్రీడాకారుల మధ్య, ప్రజల మధ్య స్నేహ సంబంధాలు,ఐక్యత మెరుగుపడతాయని క్రీడల్లో యువకులు పాల్గొని మానసికంగా, శారీరకంగా,ఆరోగ్యంగా ఎదగాలని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. క్రీడలు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందిస్తాయని, క్రీడలతో పోటీతత్వం బలపడుతుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ పార్లమెంట్ కో కన్వీనర్ మడాపురం నరసింహ గౌడ్ కొత్తూరు మున్సిపాలిటీ మాజీ బీజేపీ అధ్యక్షులు ఎర్రవల్లి నాగరాచారి,సీనియర్ నాయకులు బొడ్డు జగన్,మున్సిపాలిటీ బీజేపీ ప్రధాన కార్యదర్శిలు కోసిగి మల్లేష్ నాగనీ సురేందర్ అలాగే ఉపాధ్యక్షులు ఏనుగువిజయ్ భాస్కర్ రెడ్డి,వడ్ల ప్రభాకర్,బిజెపి నాయకులు సందీప్,క్రీడాకారులు భానుచందర్,కార్తీక్,అమర్నాథ్,త్రయంబకేశ్వర్,చైతన్య ,మహేష్,సుప్రీత్,సచిన్,బబ్లు మరియు ఇతర క్రీడాకారులు పాల్గొన్నారు.

# మొగిలిగిద్ద గ్రామంలో 6 వ వారం, సామూహిక హనుమాన్ చాలీసా పఠనం

**హాజరైన గ్రామస్తులు,మహిళలు,చిన్నారులు**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** ఫరుక్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో 6వ వారం దేవాలయంలో సామూహిక హనుమాన్ చాలీసా పఠనం జరిగింది ప్రజలలో భక్తి తరంగాలు ఉప్పొంగిపోయాయి. ఓంకారం తో పరిసరాలు ఉప్పొంగినాయి గ్రామానికి చెందిన చిన్నారులు సమూహంగా హనుమాన్ చాలీసా పఠనం చేసి దేవాలయాన్ని ఆధ్యాత్మికతతో నింపారు.చిన్నారులు పవిత్రంగా శ్రీ గణపతి స్తోత్రం,నవగ్రహ స్తోత్రాలు కూడా ఏకకంఠంగా పారాయణం చేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు,భక్తులు, తల్లిదండ్రులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఆనందభరితమైన వాతావరణం నెలకొన్నదని తెలిపారు.

# 18న ఉత్తరాఖండ్ కౌథీగ్ ఉత్సవం




**ప్రజావినికిడి,(హిమాయత్ నగర్):** మేడ్చల్ జిల్లా ఎల్లంపేట వద్ద జనవరి 18న ఉత్తరాఖండ్ కౌథిగ్ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నామని దేవ్ భూమి ఉత్తరాఖండ్ సేవా సంస్థన్, శ్రీ దక్షిణేశ్వర్ కేదార్నాథ్ మందిర్ ట్రస్ట్ సభ్యులు తెలిపారు. బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో శ్రీ దక్షిణేశ్వర్ కేదార్నాథ్ ట్రస్ట్ చైర్మన్ జయపాల్ సింగ్ నాయాల్ మాట్లాడారు. ఈ ఉత్సవం శ్రీ దక్షిణేశ్వర్ కేదార్నాథ్ టెంపుల్ వద్ద మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 6:30 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముందు రోజు 16,17 తేదీల్లో ఎల్లంపేట వద్ద గల శ్రీ దక్షిణేశ్వర్ కేదార్నాథ్ టెంపుల్ ప్రాంతంలో వివిధ దేవత విగ్రహాల ప్రాణ ప్రతిష్ట నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నవగ్రహ విగ్రహాలు,శ్రీ కృష్ణ, హనుమాన్, ఆచలేశ్వర్ మహాదేవ్ శివలింగ,శివ పంచాయతన్, నాగ్-నాగిన్ విగ్రహాలు, వీటితో పాటు రెండు సంత్ నివాస్ సముదాయాలను స్థాపిస్తున్నట్లు వెల్లడించారు.ఈ వేడుకల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ఉత్తరాఖండ్ వాసులు, తెలుగు ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కౌథీగ్ ఉత్సవం నగరం లో మొదటిసారిగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. బిజెపి,కాంగ్రెస్ నేతలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నరేందర్ చతుర్వేది, బల్వీర్ సింగ్,దీప్తి రావత్,యోగేష్ అగర్వాల్,బల్వీర్ ప్రసాద్ పెనోలి, లోక్సింగ్ రావత్, రాజేందర్ సింగ్ రావత్, పవన్ కుమార్, మహేశ్వరి భిస్తు, మితిలేష్ పెనోలి తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ సీట్ల పై సీఎంకు లేఖ

## ఎంపీ ఆర్ కృష్ణయ్య



**ప్రజావినికిడి,(అంబర్ పేట్):**
ఎస్టీ విద్యార్థులకు హాస్టల్ సీట్లు దొరకక చదువు మానుకుంటున్నారని ఎంపీ ఆర్ కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు రాష్ట్ర ముఖ్య మంత్రికి సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. హైదరాబాద్, రంగారెడ్డి,మేడ్చల్ జిల్లాలో చదువుకునే విద్యార్థులకు సీట్లు దొరకక నానా యాతన పడే దుస్థితి నెలకొన్నదన్నారు. ఇంజనీరింగ్, డిగ్రీ, పీజీ, ఫార్మసీ కాలేజీలు వేల సంఖ్యలో ఉన్నా ఏ మాత్రం సరిపోవడం లేదన్నారు. పైగా ఎస్సీ, ఎస్టీల విద్యార్థులకు ప్రైవేట్ హాస్టల్స్ లో నెలకు 5వేల ఖర్చుపెట్టి చదివే ఆర్థిక స్తోమత లేక అద్దె ఇల్లు కూడా ఇవ్వడం లేదు.అద్దె రూములు తీసుకొని చదవాలంటే ఆర్థిక, సామాజిక సమస్యలు ఎదుర్కొంటున్నారు. గిరిజన విద్యార్థులు ఇప్పుడిప్పుడే ఉన్నత విద్య చదవడానికి ముందుకు వస్తున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులను చదువుకోవడానికి అనేక పథకాలు ప్రకటిస్తుంది. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్య మంత్రి సీఎం రేవంత్ రెడ్డి గిరిజనుల చదువులకై హైదరాబాదులో 5, రంగారెడ్డి 4,మేడ్చల్ జిల్లాలో 4 కాలేజీ హాస్టల్ లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రపంచ సినిమా పండుగలో
# వంతుకు అవార్డులు






**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
ప్రపంచ సినిమా పండుగ...వేదిక సిమ్లా హిమాచల్ ప్రదేశ్... వచ్చిన ఎంట్రీలు...11,000 పైగా... ఇచ్చిన అవార్డులు... సుమారు 300..సిమ్లా హిమాచల్ ప్రదేశ్ వేదికగా ఇటీవల జరిగిన ప్రపంచ సినిమా అంతర్జాతీయ చలనచిత్రోత్సవాల్లో తెలుగులో విచిత్రం వంతు విభాగాలలో అవార్డులు గెల్చుకొని తెలుగు సినిమా సత్తా మరోసారి చూపించింది. క్షీణించిపోతున్న మానవతా విలువల్ని కళ్ళకు కట్టినట్టుగా చూపించిన దర్శక నిర్మాత డాక్టర్ రావుల మోహన్ రెడ్డి వంతులకు చిత్రానికి ఉత్తమ కథ ఉత్తమ దర్శకుడిగా ఎంపికయ్యారు. వంతులు తెరపైన కనిపించే ఏకైక పాత్రలో ఎలక్షన్ దర్శకుడు నటుడు డాక్టర్ పిసి ఆదిత్య కనబరిచిన అసమాన నటనకు గాను ఉత్తమ స్క్రీన్ ప్లే ఉత్తమ నటుడుగా అవార్డుకు ఎంపిక అయ్యారు. కన్న పిల్లల్ని నమ్మి తను కష్టపడి సంపాదించిన ఆస్తుల్ని పిల్లలకు పంచిన తర్వాత ఆ పిల్లలు తల్లిదండ్రులని తల్లిదండ్రులని నిర్లక్ష్యం చేస్తే వాళ్లు ఎలాంటి దీనస్థితిలో బ్రతుకుతున్నారన్న వాస్తవ సంఘటనలకు రూపమే ఈ వంతులకు చిత్రం.ఈ చిత్రం చూసిన వారందరినీ ఆలోచింపజేసే విధంగా నటించిన పిసి ఆదిత్య నటన ప్రేక్షకుల గుండెల్ని తట్టి కన్నీరు పెట్టిస్తోంది.ఇంతటి ఉదాత్తమైన లఘు చిత్రం ప్రపంచ సినిమా వేదికపై అవార్డులు పొందడం దర్శక నిర్మాతగా తన జన్మ ధన్యం అని డాక్టర్ రావుల మోహన్ రెడ్డి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. పిసి ఆదిత్య స్పందిస్తూ తన నటనను గుర్తించి ఇప్పటికే పలు జాతీయ అంతర్జాతీయ చలనచిత్ర ఉత్సవాలలో అవార్డులు రావడం రచయితగా నటుడిగా తన బాధ్యతను మరింత పెంచాయని భవిష్యత్తులో మరిన్ని సందేశాత్మక చిత్రాలు నటిస్తానని అన్నారు.

# ముగ్గుల పోటీల్లో పాల్గొన్న శ్రీమతి దేవిరెడ్డి కమల సుధీర్ రెడ్డి..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**సంక్రాంతి సంబారాల్లో బాగంగా ఆదివారం రోజు ఎల్బీనగర్ నియోజకవర్గంలోని చైతన్యపురి డివిజన్ పరిధిలోని విద్యుత్ నగర్ కాలనీ నందు చైతన్యపురి డివిజన్ యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో ముగ్గుల పోటీల కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా జయ చంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ శ్రీమతి దేవిరెడ్డి కమల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.ముగ్గుల పోటీలు,ముచ్చట గొలుపు గొబ్బెమ్మలు,పతంగుల రెపరెపలతో సంక్రాంతి సందడి మొదలైంది.చిన్నారులు ఎంతో ఉత్సహంగా పంతగులు ఎగురవేస్తూ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా కమల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి పండించిన పంట ఇళ్లకి చేరే సమయం ఇది.ధాన్యలక్ష్మికి స్వాగతం చెప్పేందుకు ఇంటి ముందు అందమైన రంగవల్లులు దర్శనమిస్తాయి.చిన్న పిల్లల దగ్గర నుంచి పెద్దవాళ్ళ వరకు ముగ్గుల్లో గొబ్బెమ్మలను పెట్టి పూలతో అలంకరించి పాటలు పాడతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మీనారాయణ గౌడ్,శోభ రాణి, ప్రసాద్,రంగేశ్వరి, నాగలక్ష్మి, జయశ్రీ, కాలనీ మహిళా నాయకులు అర్చన, కవిత, స్వాతి,అనురాధ, సయిదా,సనుత, మహిళలు,తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# నూతన కమ్యూనిటి హాల్ ప్రారంభోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని సిరి హిల్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి నూతన కమ్యూనిటి హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ ఇట్టి కమ్యూనిటి హాల్ నందు ఫ్లోరింగ్ పనులు,కరెంట్ స్తంభం,అదనపు గదులు నిర్మించలని కోరారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, ముందుగా ఇట్టి కమ్యూనిటి హాల్ స్థలం కబ్జాకు కాకుండా కాపాడుకోవడం శుభ పరిణామం అని అన్నారు.శివారు ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయి అని అన్నారు.భవిష్యత్తు అవరసరాల దృష్ట్యా ఇప్పటికే ట్రంక్ లైన్ నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుంది అని అన్నారు.ఇట్టి పనులు తుదిదశకు చేరుకోవడం జరిగింది అని అన్నారు.ఇట్టి పనులు పూర్తి అయితే చుట్టుపక్కల కాలనీ వాసుల డ్రైన్స్ సమస్యలు పరిష్కారం అవుతాయి అని అన్నారు.రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అన్నారు.అలాగే మీరు అడిగిన పనులు కూడా చేస్తామని హామీ ఇచ్చారు.ఇట్టి కాలనీవాసులు తమ స్వంత నిధులతో ఇట్టి కమ్యూనిటి హాల్ నిర్మించుకోవడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,సింగిరెడ్డి మల్లీశ్వరి రెడ్డి,మహిళా అధ్యక్షురాలు కోసనం ధనలక్ష్మి వెంకట్ రెడ్డి,యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి,అనిల్ కుమార్,అధ్యక్షులు రవీంద్ర రెడ్డి,ప్రధాన కార్యదర్శి బానోతు శ్రీను,గౌరవ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్,ఉపాదక్షులు మురళి,కోశాధికారి సర్వేశ్వర చారి,సంయుక్త కార్యదర్శులు వెంకటేష్ గౌడ్,స్వామి గౌడ్ పలువురు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# గుజరాత్ పాటిదర్ సమాజ్ గోల్డెన్ జూబ్లీ వేడుకలు

**ప్రజావినికిడి,(నాగోల్):**
ఆదివారం రోజు నాగోల్ డివిజన్ పరిధిలోని శుభం కన్వెన్షన్ హాల్‌లో గుజరాత్ పాటిదర్ సమాజ్ గోల్డెన్ జూబ్లీ వేడుకలు అత్యంత వైభవంగా,ఘనంగా నిర్వహించబడ్డాయి. 50 సంవత్సరాలుగా పాటిదర్ సమాజం సామాజిక, సాంస్కృతిక,విద్యా మరియు సేవా రంగాలలో అందిస్తున్న సేవలను స్మరించుకుంటూ ఈ గోల్డెన్ జూబ్లీ కార్యక్రమాన్ని జరుపుకోవడం గర్వకారణమని వక్తలు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ మేడ్చల్ రూరల్ జిల్లా ప్రభారి సామ రంగారెడ్డి నాగోల్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి చింతల అరుణ సురేందర్ యాదవ్ హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గుజరాత్ పాటిదర్ సమాజం కష్టపడి పనిచేసే స్వభావం, ఐక్యత, క్రమశిక్షణతో దేశ అభివృద్ధికి తోడ్పడుతూ అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలుస్తోందని ప్రశంసించారు. సమాజం విద్య, వ్యాపారం, సేవా కార్యక్రమాల్లో సాధించిన ప్రగతి






అభినందనీయమని తెలిపారు. భవిష్యత్ తరాలు కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. పాటిదర్ సమాజం ఐక్యతే వారి విజయానికి మూలమని పేర్కొన్నారు.సమాజ అభివృద్ధితో పాటు చుట్టూ ఉన్న సమాజాల అభ్యున్నతికి కూడా పాటిదర్ సమాజం చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని అన్నారు.ఇలాంటి గోల్డెన్ జూబ్లీ వేడుకలు యువతలో సేవాభావాన్ని, సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని తెలిపారు.
ఇలాంటి కార్యక్రమాలు వివిధ ప్రాంతాల ప్రజలను ఒక వేదికపైకి తీసుకువచ్చి సామాజిక సౌహార్ద్రాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాటిదర్ సమాజ పెద్దలను, వ్యవస్థాపకులను, సేవలందించిన నాయకులను ఘనంగా సన్మానించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాటిదర్ సమాజ నాయకులు,యువత, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ గోల్డెన్ జూబ్లీ వేడుకలను విజయవంతం చేశారు.

# సంక్షేమం.. అభివృద్ధికి ఆదర్శనీయుడు ఎన్టీఆర్

## హైదరాబాద్ తర్వాత అభివృద్ధి చెందుతున్న సిటీ ఖమ్మం

## ఖమ్మం నుంచే అన్ని జాతీయ రహదారులు -ఎన్టీఆర్ పార్కు ప్రారంభోత్సవంలో మంత్రి తుమ్మల

**ఖమ్మం, జనవరి 11 ప్రజావినికిడి**
అభివృద్ధికి, సంక్షేమానికి కుల, మతాలకతీతంగా, నీతి, నిజాయితీగా పని చేసిన నేత.. యుగపురుషుడు ఎన్టీఆర్ అని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. ఆయన పేరుతో ఖమ్మంలో ఏర్పాటు చేసుకున్న పార్కును ప్రారంభించడం అందరికీ గర్వ కారణమని పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని బ్యాంకు కాలనీలో రూ.కోటి వ్యయంతో నిర్మించిన పార్కును ఆదివారం ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. రాజకీయాల్లో నీతి, నిజాయితీతోపాటు నిబద్ధతను, పట్టుదలను సమాజానికి నేర్పించి నలు దిక్కులా తెలుగుజాతి గౌరవాన్ని వ్యాపింపజేసిన మహా నేత ఎన్టీఆర్ పేరుతో పార్కు ప్రారంభించడం ఆదర్శనీయమన్నారు. అన్ని మతాలు, కులాలు, అన్ని పార్టీలను గౌరవించిన నేత అని తుమ్మల గుర్తు చేశారు. తెలంగాణలో హైదరాబాద్ తర్వాత అభివృద్ధి చెందుతున్న నగరం ఖమ్మం అని పేర్కొన్నారు. దేశంలో భాగ్యనగరం మాదిరే



రాష్ట్రంలో ఖమ్మం సిటీ అందరినీ అక్కున చేర్చుకుని.. వారి అభివృద్ధికి తోడ్పాటునిస్తుందన్నారు. తద్వారా అన్ని వర్గాల లివింగ్ సిటీగా ఆదరణ కలిగి ఉందని చెప్పారు. జాతీయ రహదారులన్నీ ఖమ్మం మీదుగానే వెళుతున్నాయన్న తుమ్మల.. వాటి నిర్మాణం పూర్తయితే తెలంగాణలోనే ఖమ్మం నివాస యోగ్యమైన ప్రధాన నగరంగా నిలువనుందన్నారు.

# ప్రపంచానికి మేడారం జాతరను పరిచయం చేస్తాం

## జాతర కోసం రూ.251 కోట్లు వెచ్చిస్తున్నాం -15 కల్లా జాతర పనులు పూర్తి

## మేడారాన్ని సందర్శించిన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు -18న రాష్ట్ర క్యాబినెట్ సమావేశం

ములుగు**జనవరి 11 ప్రజావినికిడి**
సమ్మక్క-సారలమ్మ జాతర కేవలం గిరిజనుల పండుగ మాత్రమే కాదు ఈ వేడుక తెలంగాణ గుండె చప్పుడు, ఆత్మగౌరవ ప్రతీక అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన మేడారంలో జాతర పనులను మంత్రులు శ్రీధర్ బాబు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారులను దర్శించుకున్నారు. అనంతరం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ జాతర విశిష్టతను, సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పేలా శాశ్వత నిర్మాణాలతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. జాతర ఏర్పాట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం రూ.251 కోట్లు ఖర్చు చేస్తున్నదని, ఇందులో జాతర నిర్వహణ కోసం రూ.150 కోట్లు, శాశ్వతంగా గుడి నిర్మాణ పనులకు గాను రూ.101కోట్లు వెచ్చిస్తున్నట్లు వివరించారు.
ఇప్పటికే జాతర పనులు 85శాతం పూర్తి అయ్యాయని అన్నారు. మిగిలిన పనులు 15వ తేదీ వరకు పూర్తి అవుతాయని తెలిపారు. పూర్తి చేసిన పనులకు 24గంటల్లో బిల్లులు మంజూరు చేస్తున్నామని అన్నారు. ఈ నెల 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారానికి రానున్న నేపథ్యంలో అక్కడే క్యాబినెట్ సమావేశం నిర్వహించేలా ప్రణాళిక రూపొందించినట్లు ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు.
మంత్రి సీతక్క మాట్లాడుతూ, మేడారానికి ఆదివారం ప్రతి గంటకు సగటున వెయ్యి వాహనాలు చేరుకున్నాయని తెలిపారు. ఐదు లక్షల మంది భక్తులు దర్శనం చేసుకున్నారని వెల్లడించారు. ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ జాతర సమయంలో తొక్కిసలాట వంటి సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని సూచించారు.
మేడారం మాస్టర్ ప్లాన్‌తో దర్శన సామర్థ్యం పెంపు



మేడారం జాతర పనుల పురోగతిపై ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క, శ్రీధర్‌బాబు ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆర్అండ్‌బీ శాఖ పనులను నిర్దిష్ట గడువులోగా అన్ని పనులు తప్పనిసరిగా పూర్తి చేయాలని అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశాలు జారీ చేశారు. ప్రాకారం మరియు క్యూలైన్ మధ్య సుమారు 12 అడుగుల లోతు వ్యత్యాసం ఉన్న ప్రాంతాలను మట్టితో నింపి ఈ నెల 15లోపు పూర్తి చేస్తామని పంచాయతీరాజ్ ఈఈ మంత్రికి వివరించారు. క్యూ లైన్‌ల కోసం మొత్తం 1,086 రైలింగ్ ఫ్యాబ్రికేషన్ సిద్ధంగా ఉన్నట్టు వివరించారు. దేవాలయ పరిసరాల్లో ల్యాండ్‌స్కేపింగ్ పనులపై జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ మాట్లాడారు. రెండు సబ్ స్టేషన్ల నుంచి మేడారానికి విద్యుత్ సరఫరా చేస్తున్నామని, షార్ట్ సర్క్యూట్‌లు, విద్యుత్ చోరీలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. పరిశుభ్రత విషయంలో కుంభమేళాను ఉదాహరణగా తీసుకుని అక్కడ అమలు చేసిన ఉత్తమ విధానాలను మేడారంలోనూ అనుసరించాలని మంత్రి ఆదేశించారు.
రవాణా ఏర్పాట్లపై ఆర్‌టీసీ డీఎం వివరాలు అందజేశారు. జాతర కోసం మొత్తం 3,600 బస్సులను 51 పాయింట్ల నుంచి నడుపుతున్నామని తెలిపారు. గద్దెల సమీపంలోని టీటీడీ కళ్యాణ మండపంలో 50 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేశామని, అలాగే 30 పెరిఫెరల్ హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు ములుగు జిల్లా డీఎంహెచ్‌వో తెలిపారు. స్పెషలిస్టు డాక్టర్లను అందుబాటులో ఉంచాలని మంత్రి ఆదేశించారు.జాతర పనులు దాదాపు పూర్తయ్యాయని, మిగిలిన పనులను ఈ నెల 15వ తేదీలోపు పూర్తిచేస్తామని జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర వెల్లడించారు. ఆర్అండ్‌బీ శాఖ పనులు భక్తుల రద్దీ దృష్ట్యా కొంత ఆలస్యం అయినా నిర్ణీత గడువులోగా అన్ని పనులు పూర్తి చేస్తామన్నారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఫైనాన్స్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, దేవాదాయ శాఖ కమిషనర్ హరీశ్, జిల్లా ఎస్పీ రామ్‌నాథ్ కేకన్, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్ అండ్ బీ ఈఎన్‌సీ, మార్కెట్ కమిటీ చైర్మెన్ రేగ కళ్యాణి, ఆర్డీఓ వెంకటేష్, ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# రుక్మిణిలో అన్నీ వెరియేషన్స్..!

సౌత్ లో ప్రస్తుతం సూపర్ ఫాంలో ఉన్న భామ రుక్మిణి వసంత్. సప్త సాగరాలు దాటి సినిమాతో సూపర్ పాపులర్ అయిన ఈ అమ్మడు ఆ తర్వాత వరుస స్టార్ ఛాన్స్ లను అందుకుంటుంది. కాంతారా చాప్టర్ 1 లో తన రోల్ తో ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేసింది ఈ అమ్మడు. కాంతారా 1 తో రుక్మిణి వసంత్ సత్తా చాటగా ఆమె క్రేజ్ మరింత పాపులర్ అయ్యింది. అందుకే అమ్మడికి వరుస ఛాన్స్ లు ఇస్తున్నారు. ఐతే రుక్మిణి వసంత్ ప్రస్తుతం ఎన్ టీ ఆర్ డ్రాగన్ సినిమాలో ఛాన్స్ పట్టేసింది. ఆ సినిమాతో అమ్మడు ఒక రేంజ్ లో క్రేజ్ తెచ్చుకునే ఛాన్స్ ఉంది.రుక్మిణి వసంత్ యష్ తో టాక్సిక్ సినిమా ఛాన్స్ అందుకుంది. డ్రాగన్ లో తన లుక్ ఎలా ఉంటుందో తెలియదు కానీ యష్ టాక్సిక్ సినిమాలో రుక్మిణి వసంత్ గ్లామర్ రోల్ లో కనిపిస్తుంది. రుక్మిణి వసంత్ సప్త సాగరాలు దాటిలో ప్రేమికురాలిగా.. కాంతారా చాప్టర్ 1లో ఒక డిఫరెంట్ రోల్ చేయగా టాక్సిక్ సినిమాలో ఆమె ఇదివరకు ఎప్పుడు లేని విధంగా గ్లామర్ రోల్ తో మెస్మరైజ్ చేయనుంది.రుక్మిణి వసంత్ లో ఈ వేరియేషన్స్ ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేస్తున్నాయి. రుక్మిణి ఇప్పటికే సౌత్ లో మంచి ఫాలోయింగ్ ఏర్పరచుకోగా రాబోతున్న ఈ సినిమాలతో మళ్లీ అదరగొట్టే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. రుక్మిణి వసంత్ ఒక ప్లానింగ్ ప్రకారంగానే కెరీర్ కొనసాగిస్తుందని చెప్పొచ్చు. తప్పకుండా అమ్మడు సౌత్ లో టాప్ ప్లేస్ కైవసం చేసుకునేలా ఉంది.మొన్నటిదాకా నేషనల్ క్రష్ గా రష్మిక మందన్న ఉండగా ఇప్పుడు ఆ ప్లేస్ లో రుక్మిణి వసంత్ పేరు మారు మోగిపోతుంది. తెలుగులో ఇప్పటికే స్టార్ ఛాన్స్ లతో దూసుకెళ్తున్న అమ్మడు నెక్స్ట్ రాబోయే సినిమాలతో కూడా తన సత్తా చాటేలా ఉంది. ఇచ్చిన పాత్రకు పూర్తి స్థాయిలో న్యాయం చేస్తూ అదరగొట్టేస్తున్న అమ్మడు రాబోయే ఐదారేళ్ల కెరీర్ లో టాప్ రేంజ్ కొనసాగించేలా ఉంది.రుక్మిణితో పాటు మిగతా భామలంతా కూడా ప్రయత్నిస్తున్నా ఈమధ్య కాలంలో సోషల్ మీడియాలో ఎక్కువగా సెర్చ్ చేస్తున్న హీరోయిన్ గా రుక్మిణి అదరగొట్టేస్తుంది. తారక్ సినిమానే కాదు నెక్స్ట్ చరణ్ తో కూడా అమ్మడు జత కట్టే ఛాన్స్ లు ఉన్నాయని తెలుస్తుంది. సో క్యారెక్టర్ డిమాండ్ చేస్తే రుక్మిణి వసంత్ యాక్టింగ్ తోనే కాదు గ్లామర్ సైడ్ కూడా ఓపెన్ అయ్యి ఇంప్రెస్ చేసేలా ఉంది. మరి రుక్మిణి ఈ వేరియేషన్స్ ఎంతమేరకు అమ్మడికి ప్లస్ అవుతాయన్నది చూడాలి.



# మా అల్లరి ఎలా ఉంటుందో థియేటర్‌లో చూస్తారు : హీరో రవితేజ

**‘భర్త మహాశయులకు విజ్ఞప్తి’ చిత్రంలో ఫైట్లు కూడా హాస్యంగా, ప్రేక్షకులను నవ్వించేలా ఉంటాయన్న రవితేజ**

ఆద్యంతం నవ్వులతో సాగే పూర్తి వినోదాత్మక చిత్రం ‘భర్త మహాశయులకు విజ్ఞప్తి’లో తాను, ఆషికా, డింపుల్ కలిసి చేసిన అల్లరి ఎలా ఉంటుందో థియేటర్లలోనే చూడాలని హీరో రవితేజ అన్నారు. రవితేజతో పాటు ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతి కథనాయికలుగా నటించిన ఈ చిత్రాన్ని దర్శకుడు కిశోర్ తిరుమల తెరకెక్కించారు. సుధాకర్ చెరుకూరి నిర్మించిన ఈ సినిమా ఈ నెల 13న ప్రేక్షకుల ముందుకు రానుంది.సినిమా విడుదల నేపథ్యంలో నిన్న రాత్రి హైదరాబాద్‌లో జరిగిన ప్రీరిలీజ్ వేడుకలో దర్శకులు హరీశ్ శంకర్, బాబీ, శివ నిర్వాణ తదితరులు అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ.. ఈ సినిమాలో ఫైట్లు కూడా హాస్యంగా, ప్రేక్షకులను నవ్వించేలా ఉంటాయన్నారు.

తాను ఈ సినిమాలో అందంగా కనిపించానంటే అందుకు కారణం సినిమాటోగ్రాఫర్ ప్రసాద్ మూరెళ్లేనని పేర్కొన్నారు. సినిమా ఫలితాలతో సంబంధం లేకుండా కొంతమంది దర్శకులతో కలిసి పని చేయడాన్ని తాను ఎంతో ఆస్వాదిస్తానని చెప్పారు. అనిల్ రావిపూడి, హరీశ్ శంకర్, బాబీ, కిశోర్ లాంటి దర్శకులతో పని చేయడం తనకు చాలా ఇష్టమని వెల్లడించారు. ఈ సినిమాతో తనకు, దర్శకుడు కిశోర్‌కు మంచి హిట్ ట్రాక్ ఏర్పడాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ చిత్రం కచ్చితంగా భారీ విజయం సాధిస్తుందని రవితేజ ధీమా వ్యక్తం చేశారు.

# త్వరలో నంది అవార్డుల ప్రధానోత్సవం..



ఉత్తమ చిత్రాలు, ఉత్తమ నటీనటులు, సాంకేతిక నిపుణులను గుర్తించి వారికి బంగారు, రజత, కాంస్య, తామ్ర నంది పురస్కారాలను ప్రభుత్వం అందజేస్తూ ఉంటుంది. ఇకపోతే 1964లో ఈ నంది అవార్డుల ప్రధానోత్సవం ప్రారంభం అయింది. దాదాపు 50 సంవత్సరాలు ఈ పరంపర కొనసాగింది. 2014, 2015, 2016 సంవత్సరాలకు గానూ 2017లో ఈ నంది అవార్డులను ప్రకటించారు. ఆ తర్వాత నంది అవార్డుల ప్రధానం పై ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. నిజానికి 2024లో అవార్డుల ప్రధానోత్సవం ఉంటుంది అని ప్రభుత్వం ప్రకటించింది. కానీ మళ్ళీ ఆ ఊసు ఎత్తకపోవడం గమనార్హం

# శర్వానంద్ ‘నారీ నారీ నడుమ మురారి’ ట్రైలర్

## ఆద్యంతం నవ్వులే నవ్వులు!




యంగ్ హీరో శర్వానంద్ నటిస్తున్న కొత్త చిత్రం ‘నరి నరి నడుమ మురారి’ ట్రైలర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. రామ్ అబ్బరాజు దర్శకత్వంలో రానున్న ఈ ఫీల్-గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ట్రైలర్ ఆద్యంతం నవ్వులు పంచుతోంది. పాత ప్రేమ కథ తన ప్రస్తుత వైవాహిక జీవితాన్ని నాశనం చేయకుండా ఓ యువకుడు పడే పాట్లను సరదాగా చూపించారు. సంక్రాంతి కానుకగా ఈ చిత్రం జనవరి 14న థియేటర్లలోకి రానుంది.

ట్రైలర్‌ను పరిశీలిస్తే, కథనాయకుడు గౌతమ్ (శర్వానంద్) పాత్రను పరిచయం చేశారు. ఇంజినీరింగ్ చదివి ఆర్కిటెక్ట్‌గా ఎందుకు పనిచేస్తున్నావని కాబోయే మామ అడిగిన ప్రశ్నకు, “నేను మాత్రమే కాదు, బీటెక్ చదివిన ఏ అబ్బాయి కూడా ఈ ప్రశ్నకు సమాధానం చెప్పలేడు” అని చెప్పే డైలాగ్ యువతను ఆకట్టుకుంటోంది. నిత్య (సాక్షి వైద్య)తో పెళ్లైన తర్వాత, గౌతమ్ జీవితంలోకి అతని మాజీ ప్రియురాలు (సంయుక్త) తిరిగి వస్తుంది. తమ పాత కథ గురించి భార్యకు చెప్పాలని ఆమె పట్టుబట్టడంతో వచ్చే సమస్యల చుట్టూ సినిమా తిరుగుతుందని స్పష్టమవుతోంది.ఈ సినిమా విడుదలలో చిత్ర బృందం ఓ కొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. జనవరి 14న సాయంత్రం 5:49 గంటల నుంచి షోలు ప్రారంభమవుతాయని ప్రకటించడం అందరినీ ఆశ్చర్యపరిచింది. సాధారణంగా ఉదయం షోలతో ప్రారంభమయ్యే సినిమాలకు భిన్నంగా, సాయంత్రం షోను ఎంచుకోవడంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.సంక్రాంతికి, ముఖ్యంగా జనవరి 14వ తేదీకి శర్వానంద్‌కు మంచి సెంటిమెంట్ ఉంది. గతంలో ఆయన నటించిన ‘శతమానం భవతి’, ‘ఎక్స్‌ప్రెస్ రాజా’ చిత్రాలు ఇదే తేదీన విడుదలై ఘన విజయం సాధించాయి. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామబ్రహ్మం సుంకర ఈ చిత్రాన్ని నిర్మించారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందించగా, జ్ఞాన శేఖర్ వి.ఎస్, యువరాజ్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు చేపట్టారు.



# మన శంకరవరప్రసాద్ గారి హవా..

## నిమిషాల్లోనే హౌస్‌ఫుల్!

సంక్రాంతి పండుగ సందడిని ఒక్కరోజు ముందే తీసుకొస్తూ, మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేశ్ నటించిన ‘మన శంకరవరప్రసాద్ గారు’ సినిమా హవా మొదలైంది. రేపు (జనవరి 12) ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ చిత్రం అడ్వాన్స్ బుకింగ్స్ ఈరోజు ప్రారంభం కాగా, అభిమానుల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. బుకింగ్స్ తెరిచిన నిమిషాల్లోనే హైదరాబాద్, వైజాగ్, విజయవాడ వంటి ప్రధాన నగరాల్లోని థియేటర్లలో ‘హౌస్‌ఫుల్ల బోర్డులు దర్శనమిచ్చాయి.

ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి రూపొందించిన ఈ అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో అభిమానుల కోరిక మేరకు రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు స్పెషల్ ప్రీమియర్ షోలకు అనుమతినిచ్చాయి. నేటి రాత్రి 8 గంటల నుంచే ఈ ప్రత్యేక ప్రదర్శనలు ప్రారంభం కానున్నాయి.ఈ స్పెషల్ ప్రీమియర్ షోల కోసం టికెట్ ధరలను కూడా ఖరారు చేశారు. తెలంగాణలో టికెట్ ధర రూ.600గా నిర్ణయించగా, ఆంధ్రప్రదేశ్‌లో రూ.500గా అందుబాటులో ఉంచారు. భారీ తారాగణం, పండుగ సీజన్ కావడంతో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించడం ఖాయమని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# ఇప్పటికైనా ఈ సమస్య బయటకు రావడం సంతోషం

## చిరంజీవి సినిమాకు కోర్టు రక్షణ.. స్పందించిన విజయ్ దేవరకొండ



మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న ‘మన శంకర వర ప్రసాద్ గారు’ సినిమాపై వ్యవస్థీకృత నెగెటివ్ ప్రచారాన్ని అడ్డుకుంటూ కోర్టు ఇచ్చిన తీర్పుపై యంగ్ హీరో విజయ్ దేవరకొండ స్పందించారు. ఈ పరిణామంపై కొంత సంతోషంగా, కొంత విచారంగా ఉందంటూ తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. టికెటింగ్ ప్లాట్‌ఫామ్‌లలో సినిమాపై దురుద్దేశపూర్వక రేటింగ్‌లు, సమీక్షలను నిరోధించేలా కోర్టు ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే.అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ‘మన శంకర వర ప్రసాద్ గారు’ సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఎక్స్ వేదికగా విజయ్ దేవరకొండ ఒక పోస్ట్ పెట్టారు. “ఈ వార్త చూడగానే సంతోషం, బాధ రెండూ కలిగాయి. ఎంతోమంది కష్టం, కలలు, డబ్బు దీనివల్ల రక్షించబడుతున్నందుకు సంతోషంగా ఉంది. కానీ మనవాళ్లే ఇలాంటి సమస్యలు సృష్టిస్తున్నారనే వాస్తవం బాధ కలిగిస్తోంది” అని పేర్కొన్నారు.తన ‘డియర్ కామ్రేడ్ల సినిమా విడుదల సమయం నుంచే ఇలాంటి ఆర్గనైజ్డ్ దాడులను గమనిస్తున్నానని విజయ్ గుర్తుచేశారు. “ఇన్నాళ్లూ నా గొంతు ఎవరికీ వినిపించలేదు. మంచి సినిమాను ఎవరూ ఆపలేరని నాకు చెప్పారు. కానీ నాతో సినిమా తీసే ప్రతి నిర్మాత, దర్శకుడికి ఈ సమస్య తీవ్రత ఏంటో తర్వాత అర్థమవుతుంది. ఇలాంటి పనులు చేసేవాళ్లు ఎలాంటి వాళ్లా అని ఎన్నో రాత్రులు నిద్రలేకుండా ఆలోచించాను” అని తన ఆవేదనను వెల్లడించారు.“మెగాస్టార్ అంతటి పెద్ద, శక్తివంతమైన నటుడి సినిమాకే ఇలాంటి ముప్పు రావడాన్ని ఇప్పుడు కోర్టు గుర్తించడం సంతోషంగా ఉంది. ఇది సమస్యను పూర్తిగా పరిష్కరించకపోయినా, ఒక ఆందోళన తగ్గుతుంది” అని విజయ్ తన పోస్ట్‌లో తెలిపారు. ఈ సంక్రాంతికి వస్తున్న ‘మన శంకర వరప్రసాద్ గారు’ సినిమాతో పాటు అన్ని చిత్రాలు బాగా ఆడాలని ఆయన ఆకాంక్షించారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613